18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 9 నవంబరు 2024
పేజీలు 8



## శ్రీవారిని దర్శించుకున్న దామచర్ల కుటుంబం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు దామచర్ల కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం పాంచాలవరం గ్రామానికి చెందిన లాం సరళ గుండె సంబంధిత వ్యాధితో ఈ జీవన కొంతకాలం నుండి బాధపడుతున్నారు.సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ ఓ సి)చికిత్స కోసం బిల్ ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపం లో రూ.3 లక్షలు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని లాం సరళ కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో ఎమ్మెల్యే ఆనందబాబు అందించారు.

## ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినుల క్షేత్ర పర్యటన




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాలను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు, అధ్యాపక బృందముచే శుక్రవారం సందర్శించారు. విద్యార్థినులకు అవగాహన కోసం వెర్మి కంపోస్ట్, మగ్రూమ్, కల్టివేషన్ యూనిట్, హార్టికల్చర్, మొక్కల ఉద్యానవనమును సందర్శించారు. పుట్టగొడుగుల పెంపకము, వర్మీ కంపోస్ట్ తయారీ, వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. నాగమణి, డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ గౌరీ, డాక్టర్ సుశీల వతి, వెంకటలక్ష్మి, కె.వి వసంత, ఎం. నైమిశా, నాగ మల్లేశ్వరి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## యాడిక వారి వివాహ వేడుకల్లో నూకసాని




తాళ్ళూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత. యాడిక తిరుపతిరెడ్డి కుమారుడు యాడిక మహేంద్ర రెడ్డి వివాహ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూక సాని బాలాజీ పాల్గొని పెళ్లి కుమారుడికి. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి పార్లమెంటు కార్యవర్గ సభ్యులు వల్లభనేని సుబ్బయ్య. శాగం కొండారెడ్డి.బీసీ సెల్ నాయకులు. పిన్నిక రమేష్ బాబు సీనియర్ నాయకులు సమర క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు సానే సురేష్ తోట కృష్ణ యాతం శ్రీనివా సరెడ్డి. గూడ పుల్లారెడ్డి. సేక్ అన్వర్ . గోవింద రెడ్డి మారాబత్తుల సుజాత తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీలో సీఐ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నందు ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా జరిగిన ర్యాలీలో పట్టణ సీఐ ఆర్ అహ్మద్ జానీ, హెూంగార్డు రాజబాబు పాల్గొన్నారు.

# వ్యవసాయ పథకాలు రైతులు ఉపయోగించుకోవాలి



కొండబోయినపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం రైతుల సంక్షేమాభివృద్ధికి అమలుచేస్తున్న పథకాలను రైతులు ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వ్యవసాయ అధికారులు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండబోయినపల్లి గ్రామంలో రైతులకు సామూహిక ప్రదర్శన క్షేత్రాలు పథకం కింద టిబిజి 104 రకం మినుము విత్తనాలను కృషివిజ్ఞాన కేంద్రం వారు రైతులకు ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ టిబిజి 104 మినుము రకం అన్నికాలాలకు అనుకూలంగా ఉండి అధిక దిగుబడి వస్తున్నట్లు అదేవిధంగా నీటిసదుపాయాలు ఉన్నట్లయితే ఎకరాకు సుమారు ఎనిమిది క్వింటాళ్ళ వరకు దిగుబడి సాధించవచ్చని తెలిపి మినుము పంటల సస్యరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ. వెంకటరమణ మాట్లాడుతూ టిబిజి 104 రకం మినుము తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడి ఇస్తున్నట్లు అదేవిధంగా సంబంధిత ఎరువులతో విత్తన శుద్ధి చేసుకుని తెగుళ్లను నివారించవచ్చని రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా మినుము విత్తనాల సంచులు రైతులకు అందజేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్ జి.రమేష్,ఇ.వి.రమణ, కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త టి.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి పావలిశ్రీనివాసులు, సచివాలయ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల భృతిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మత్స్యకారులు సముద్రాన్ని నమ్ముకుని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు రెండు నెలల వేట నిషేధ కాల భృతిని కూటమి ప్రభుత్వం ఇంతవరకు విడుదల చేయలేదని ఆంధ్రప్రదేశ్ ఫిషర్ మ్యాన్ కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ కోపనాతి నాగబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల శుక్రవారం విశాఖపట్నం వచ్చిన సందర్భముగా ఆమెను నాగబాబు కలిసి వినతి పత్రం అందజేసి పరిహారం ఇప్పించాలని కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హాయంలో మత్స్యకారా భృతి10000 ఇవ్వగా కూటమి ప్రభుత్వ 20వేల ఇస్తామని ఎలక్షన్ టైం లో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. మత్స్య సంపద ఎగుమతలలో ఆంధ్ర రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ప్రభుత్వమే ప్రకటించినది ఆయన గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నప్పటికీ ప్రభుత్వం మత్స్యకారులను చిన్న చూపు చూస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించి మత్స్యకారులకు న్యాయం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు అన్నారు.

# పాత బస్టాండ్ సెంటర్లో డివైడర్‌పై విగ్రహ ఏర్పాటు



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో డివైడర్ పై విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు కోన ప్రభాకర్ రావు విగ్రహం అని సమాచారం గతంలో మూడు పర్యాయాలు బాపట్ల శాసనసభ్యుడిగా పనిచేసి గవర్నర్ గా మూడు రాష్ట్రాలకు చేసి అనారోగ్యంతో కాలం చెల్లించారు. బాపట్ల పట్టణంలోని డివైడర్ పై రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా వాటిని మళ్లీ యధావిధిగా ఏర్పాటు చేయుటకు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ సానుకూలంగా ఉన్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది న్యూజిలాండ్ పర్యటనలో ఉన్నందున తిరిగి బాపట్ల వచ్చినాక అసలు విషయం తెలుస్తుంది. బాపట్ల కాంగ్రెస్ పార్టీ ప్రథమ శాసనసభ్యుడు విగ్రహాలు యధావిధిగా పెడుతున్నారు స్వతంత్రం కోసం పోరాడిన వారి విగ్రహాలు తెదేపా వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాలు ఇప్పటివరకు ఎవరూ కూడా పునర్నిర్మాణం చేసే ప్రయత్నం చేయలేకపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. వెంటనే స్పందించిన పట్టణ సీఐ వచ్చి అనుమతి లేనిదే ఎటువంటి కట్టడాలు కట్టరాదని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే నిర్మాణ కార్మికులు తొలగించా రు. విషయంపై బాపట్ల పురపాలక కమిషనర్ జి రఘునాథరెడ్డి ఈ నిర్మాణానికి సంబంధించి ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని పూర్వపు కౌన్సిల్ తీర్మానం ప్రకారం నిర్మాణం చేస్తున్నామని 15 రోజులు క్రిందట కాగితం సమర్పించారని తెలిపారు. నేషనల్ హైవే పరిధిలో ఉన్నందున మేము ఎటువంటి అనుమతులు జారీ చేయలేదు దీనిపై కలెక్టర్ ను కలిసి అనుమతులు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు.

# ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు పట్టుపడ్డ 15 వందల బెల్లపు ఊట



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నగరం ఎక్సైజ్ స్టేషన్ సిఐ శ్రీరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బందితో శుక్రవారం మండలములో విస్తృత దాడులు నిర్వహించగా వచ్చిన సమాచారం మేరకు దిండి అదవల గ్రామంలో పలుచోట్ల దాడు లు నిర్వహించగా నాటు సారా తయారీ కోసం దాసియుం చినా 15 వందల బెల్లపు ఊటను కనుగొని వాటిని ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు. అలాగే సారా తయారీ కోసం ఏర్పా టు చేసుకున్న రెండు సారాబట్టీలను కూడా గుర్తించి వాటిని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భముగా సిఐ మాట్లాడుతూ మనుషుల ప్రాణానికి హాని కలిగించే సారా తయారీ చేయడం నేరమన్నారు. సారా తయారు చేసిన, నమ్మిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్య చర్యలు తప్పమన్నారు. అలాగే స్టేషన్ పరిధిలో దుకాణా లలో నాటు సారా తయారీదారులకు బెల్లం అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన చెప్పారు. గ్రామ ప్రజలు సహరించి నాటు సారా తయారీ, అమ్మిన వారిపై సమా చారం తెలిసిన మా యొక్క ఫోన్ నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు అన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ శ్రీరాం ప్రసాద్ తెలియజేశారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ రామ్ ప్రసాద్, కానిస్టేబుల్ కే. వెంకటరమణ, పి. శ్రీనివాసరెడ్డి, కే. శ్రీనివాసరెడ్డి, స్టేషన్ డ్రైవర్ పి. భాస్కరరావు పాల్గొన్నారు. సెల్ నెంబర్ 9440902477

# కంకటపాలెంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో వేముల పరిశమ్మ(ఎస్సీ) కూతురు బిడ్డ పుట్టుకతో చెవిటి మోగా అయినా సన్నీ మలవిసర్జనకు వెళ్ళుటకు నీళ్ల కోసం వాటర్ ట్యాంక్ వద్దకు సైకిల్ పై వెళ్లిన తరుణంలో కాసేపటికి దాసరి కుమార్ అనే గ్రామస్తులు వచ్చి యార్లగడ్డ నాగయ్య,(కమ్మ) హిమబిందు, అరవింద్ ము గ్గురు సన్నీని కొడుతున్నారని సమాచారం ఇవ్వగా పరిశమ్మ ఆమె మనవడు కరుణాకర్ వెళ్లి అడగ్గా మా ఇంటి ముందు మలవిసర్జన చేస్తే కొడతామంటూ పరిసమ్మ ను ఆమె మనవడును కులం పేరుతో అసభ్యకరంగా బూతులు తిట్టి కొట్టినట్టు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ గంగాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చల్లాను పరామర్శించిన కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైయస్సార్‌సీపి దివ్యాంగుల అధ్యక్షుడు చల్ల రామయ్యను బాపట్ల ఏరియా వైద్యశాలలో పరామర్శించారు బాపట్ల వైఎస్ఆర్‌పి ఇన్చార్జ్ కోన రఘుపతి. గురువారం రాత్రి పాత బస్టాండ్ సెంటర్ నందు కోన రఘుపతి తండ్రి కోన ప్రభాకర రావు విగ్రహ ఏర్పాటు విషయంలో చల్లా రామయ్యకు ఇద్దరు వ్యక్తులకు జరిగిన తోపులాటలో స్వల్ప గాయాలై బాపట్ల ఏరియా వైద్యశాల నందు చికిత్స పొందుతున్న రామయ్యను కోన రఘుపతి వెళ్లి పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బాపట్ల వైఎస్ఆర్‌పి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎస్సీ సెల్ లీడర్ జోగి రాజా తదితరులు ఉన్నారు.

## అయ్యప్పలకు అన్న వితరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం, సోమేశ్వరస్వామి దేవస్థానం నందలి 19వ సంవత్సరం దీక్షాపరులకు చద్ది కార్యక్రమం ప్రారంభించారు సతీష్ మెరైన్ అధినేత, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. అయ్యప్పస్వామి, భవాని, శివ స్వాములు ఇతర దీక్షాపరులు 41రోజులు పాటు జరుగు ఈ చద్ది కార్యక్రమము జరుగునని సదరు కార్యక్రమము 18 డిసెంబర్ న పూర్ణాహుతి తో ముగుస్తుందని.కావున అందరూ దీక్షాపరులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించవలసినదిగా, స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కటికం సుబ్బారావు, ఈవో దీవి వెంకటేశ్వర్లు, సముద్రాలు, కొండారెడ్డి అనిల్, పెద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ గేమ్‌కు సెలెక్ట్‌యైన వేటపాలెం పీడి



వేటపాలెం, మేజర్‌న్యూస్: విజయవాడలో7 వ తేదీ జరిగిన అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడ్డీ గేమ్ లో బాపట్ల జిల్లా వేటపాలెం జడ్ . పి. గర్ల్స్ హై స్కూల్ పి.డి. జరుబుల శ్రావణి రిప్రజెంట్ చేసి ఆల్ ఇండియా సర్వీసెస్ క్రీడలకు మన రాష్ట్రము నుండి సెలెక్ట్ అవ్వడం జరిగింది. వీరు ఢిల్లీ లో జరుగు అల్ ఇండియా టోర్నమెంట్ లో పార్టిసిపేట్ చేస్తారు. ఈ సందర్భంగా శ్రావణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి సత్యనారాయణ పాఠశాల ఉపా ధ్యాయిని ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపినారు.

# ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌లో మార్పు రాలేదు

## రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మీడియాతో ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అధికారులపై వైసీపీ అధినేత జగన్ నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడాలని ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ హెచ్చరించారు. నిన్న జగన్ మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తే అధికారులను ఏదో చేస్తామని బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. శుక్రవారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నూకసాని బాలాజీ మాట్లాడారు. వైసీపీ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావటం అనేది ఓ కలగానే మిగులుతుందని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికలో వైసీపీ 11 సీట్లకే పరిమిత్తం చేసిన జగన్ సిగ్గు రాలేదని విమర్శించారు. వైసీపీ సోషల్ మీడియా సైకోలు సొంత తల్లి, చెల్లినీ అసభ్యంగా వేదిస్తే జగన్ పైశాచిక ఆనందం పొందారని అలాంటి నీచమైన వ్యక్తి జగన్ అన్నారు. సీఎం చంద్రబాబు కన్నెర్ర చేస్తే జగన్ రాష్ట్రంలో తిరగ



లేడని అన్నారు. సీఎం చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్‌లో ఎటువంటి అవినీతి పాల్పడక పోయిన కావాలానే కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడి సీఎం చంద్రబాబునీ అరెస్ట్ చేసిన వ్యక్తి జగన్ అన్నారు. గత ప్రభుత్వం ప్రతి శాఖలో అవినీతి, అక్రమాలకి వైసీపీ నేతలు పాల్పడ్డారని త్వరలో వాటి అన్నిటిని బయట పెట్టి వైసీపీ నేతలను జైలుకి పంపటం కాయం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ బాబు కష్టపడుతుంటే జగన్ ఓర్చుకోలేక ఉన్నా రని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకి ఆటం కం కలిగిస్తే ఎంతటి వారినైనా జైలుకి పంపటం కాయమన్నారు.

జగన్ సీఎం పదవి పొయ్యాక పిచ్చి పట్టి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభత్వం పాలన మారిన కొంతమంది అధికారులు గత ప్రభుత్వం వాసనను వదల్లేదని తీరు మార్చుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలేది లేదని అన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రతి కూటమి కార్యకర్తకి అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి టీడీపీ కార్యకర్త టీడీపీ సభత్వం తీసుకోవాలన్నారు. ప్రమాద సమయంలో సభ్యత్వం కార్యకర్తకి అండగా ఉంటుందని అన్నారు.

# పేర్నమిట్ట మద్యం దుకాణం వద్ద మహిళల ఆందోళన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేర్నమిట్ట వద్ద పాల డెయిరీ సమీపంలో తేజ వైన్స్ వద్ద మహిళలు శుక్రవారం ఆందోళన చేపట్టారు. మద్యం షాపులను దక్కించుకున్న వ్యక్తులు విక్రయాలు పాలసీ నిబంధనలకు లోబడి నడుపుకోవాలని డిమాండ్ చేశారు. తేజ వైన్స్ యజమాని మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణం వద్దే పర్మినెంట్ రూములను ఏర్పాటు చేసి సిట్టింగ్ సౌక్యం కల్పించడంపై ధ్వజమెత్తారు.



రోడ్డుపై బైఠాయించి నిబంధనలకు లోబడి నడుపుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఇక్కడ నుంచి షాపును తీసివేయాలని కోరారు.

# చెరువులు, కాలువల ఆధునీకరణ పనులను పూర్తి చేయాలి:కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఉన్న మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువుల ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు ఎస్టిమేషన్స్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఇరిగేషన్ శాఖ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలో సాగునీటి



చెరువులు, కాలువల పరిస్థితులు, జిల్లాలో చేపట్టిన సాగు నీటి చెరువులు, కాలువల ఆధునీకరణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన చెరువులు, కాలువల ఆధునీకరణ పనులను సత్వరం పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మండ లాల వారిగా మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు ఎస్టిమేషన్స్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో త్వరలో చేప ట్టనున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ముందస్తు చర్యలు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు చదువు సామాగ్రి అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పరిధిలోని కొప్పోలు, రెండవ లైను ఎన్టీఆర్ కాలనీలో రిడప్షన్ స్కూల్లో అనాధ పిల్లలకు పలకలు ఎగ్జాం పాడు, బలపాలు, పెన్సిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లును భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు, ఆదియోగి ఫౌండేషన్ చైర్మన్ బొంతల కృష్ణ వారి సతీమణి కుసుమాంబ వారి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఇంచార్జ్ పివి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కిషోర్ మోర్చా ఆధ్వర్యంలో ఈ ఆదియోగి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అదే విధంగా చిన్న సన్నకారు రైతులకు కూడా ఈ ఫౌండేషన్ ద్వారా చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సెగ్గెం శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని నందనవనం, ఉమ్మనపల్లి, నారాయణ పల్లి, రంగంపేట, కట్టకిందపల్లి గ్రామాలకి నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్డిఎస్ పనిలో భాగంగా సరపర నిలిపివేయ బడునని కరెంటు వినియోగదారులు సహకరించవలెనని హను మంతునిపాడు విద్యుత్ జేఇ వేముల మణికంత ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి గొట్టిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తేలప్రోలు బ్రదర్స్

సంతమాగులూరు మేజర్‌న్యూస్: ప్రజా సేవకుడు నిరంతర శ్రామికుడు ప్రజా పక్షపాతి ఓటమి ఎరుగని ధీరుడు మంత్రి గొట్టిపాటి అని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్‌బాబు ఆయన సోదరుడు ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు అన్నారు విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖను ప్రక్షాళన చేసి రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ సంస్కరణలను చేపట్టి కొన్ని కోట్ల రూపాయల ఎంఓ యులను కుదుర్చుకున్న ఘనత మంత్రి గొట్టిపాటికి చెందుతుందని వారు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను ఆయన అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## నేడు అద్దంకిలో మంత్రి గొట్టిపాటి పుట్టినరోజు వేడుకలు

అద్దంకి మేజర్‌న్యూస్: విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు వేడుకలు అద్దంకిలో శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే పట్టణంలోని ప్రధాన వీధులలో భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నాయకులు కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం వద్ద పుట్టినరోజు కేకులు కట్ చేయడం కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెదేపా కౌన్సిలర్లు వెల్లడించారు. భవాని సెంటర్ నందుగల వేయి స్తంభాల ఆలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన సందర్భంగా అద్దంకి పట్టణ నాయకులు కాకాని అశోక్ ఆధ్వర్యంలో మాలాదీక్ష చేపట్టిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. దీక్షాపరులందరూ తమ ఆతిథ్యాన్ని స్వీకరించవలసిందిగా కాకాని అశోక్ తెలిపారు.

## అబ్రహాం కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



నాగులుప్పుగుండూరు, మేజర్ న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన కొలకలూరి అబ్రహాం కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుం బాన్ని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పరామర్శించారు. రాజ్యసభ మాజీ సభ్యుడు జేడీ.శీలం, ఆ పార్టీ సంతనూతలపాడు ఇన్చార్జ్ పాలపర్తి విజేష్ రాజ్‌లు శుక్రవారం ఉప్పుగుండూరులోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అబ్రహం కుటుంబం గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచింది.




జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి
అహర్నిశలు కృషి చేయుచున్న
ప్రియతమ శాసనసభ్యులు,
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
నేరేడుపల్లి సాయి
టి.డి.పి. యువ నాయకులు,
మల్లాయపాలెం, బల్లికురవ (మం)
జూపల్లి శేషగిరిరావు
టి.డి.పి. నాయకులు,
మల్లాయపాలెం, బల్లికురవ (మం)


జనహృదయనేతకు
జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు
కృషి చేయుచున్న ప్రియతమ శాసనసభ్యులు
రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గొట్టిపాటి లక్ష్మయ్య
మాజీ మండల టిడిపి అధ్యక్షులు
బల్లికురవ
గొట్టిపాటి చౌదరిబాబు
తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి, మక్కెనవారిపాలెం


నిష్కళంక హృదయునికి
జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు
కృషి చేయుచున్న ప్రియతమ శాసనసభ్యులు
రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
జి. శ్రీచరణ్
తహశీల్దార్, అద్దంకి మండలం
రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వి.ఆర్.ఓ.లు, వి.ఆర్.ఏ.లు, అద్దంకి (మం)


జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి
అహర్నిశలు కృషి చేయుచున్న
ప్రియతమ శాసనసభ్యులు,
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
Sir
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వర్యులు
బత్తిని సింగయ్య
యం.పి.డి.ఓ., అద్దంకి మండలం
వి.ఎస్.హెచ్.వి.యం. ప్రసాదరావు
ఇ.ఓ. (పి.ఆర్. & ఆర్.డి.), అద్దంకి మండలం
మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది : గ్రామ పంచాయితీ కార్యదర్శులు :
గ్రామ సచివాలయ సిబ్బంది, అద్దంకి మండలం


జన్మదిన శుభాకాంక్షలు
నిగర్వి, నిస్వార్థ సేవాపరులు, అభివృద్ధి ప్రధాత
అద్దంకి నియోజకవర్గ ప్రజా నాయకుడు
రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
నల్లూరి మస్తాన్‌రావు
విద్యుత్ శాఖ డి.ఈ.ఈ., అద్దంకి
యం. సురేంద్రబాబు
డి.ఈ.ఈ., మార్టూరు సబ్ డివిజన్
కె. శ్రీనివాసరావు
ఏ.ఇ. విద్యుత్ శాఖ, బల్లికురవ (మం)


జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ ప్రజల అభిమాన
నాయకులు, పేద ప్రజల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికుడు, మా డైనమిక్ లీడర్
అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు,
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వర్యులు
కుక్కపల్లి శ్రీనివాసరావు
ముప్పవరం
వలపర్ల సుబ్బారావు
అద్దంకి నియోజకవర్గ టిడిపి
ఎస్సీసెల్ అధ్యక్షులు, ముప్పవరం
అమర్తపూడి ఏసోబు (చిన్న)
మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు
రేణింగవరం
జాగర్లమూడి సుబ్బారావు
(జే.కె.సి.), టిడిపి సీనియర్
నాయకులు, పంగులూరు
గొట్టిపాటి కాజాస్వామి
తెలుగుదేశం పార్టీ నాయకులు,
నూజెల్లపల్లి


మా మంత్రి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
నిత్యకృషీవలుడు, మా డైనమిక్ లీడర్
రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
చిన్న శ్రీనివాసరావు
టిడిపి అధ్యక్షులు
దొప్పలపూడి దుర్గాప్రసాదు
టిడిపి ఉపాధ్యక్షులు
మన్నెం ఏడుకొండలు
మాజీ యం.పి.పి., అద్దంకి
కుందారపు రామారావు
క్లస్టర్ ఇన్‌ఛార్జి
చుండూరి మురళి సుధాకర్‌రావు
అద్దంకి నియోజకవర్గ తెదేపా
సమన్వయ కమిటీ మెంబర్
గుంజి శ్రీనివాసరావు
టిడిపి ప్రధాన కార్యదర్శి
బిళ్లపాటి రామాంజనేయులు
యూనిట్ ఇన్‌ఛార్జి, అద్దంకి
యర్రాకుల రామాంజనేయులు
యూనిట్ ఇన్‌ఛార్జి అద్దంకి
రంగిశెట్టి సాంబశివరావు (లహరి)
తెదేపా నాయకులు, అద్దంకి


జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల
ఆశాజ్యోతి, మా డైనమిక్ శాసనసభ్యులు,
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
పఠాన్ కాలేషావలి (బాబు)
తెలుగుదేశం పార్టీ నాయకులు
పంగులూరు
పఠాన్ బాజీబాబు
రేషన్ డీలర్, టి.డి.పి. నాయకులు,
పంగులూరు

## పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టిన సర్పంచ్ కామనబోయిన



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం సర్పంచ్ కామన బోయిన రమణమ్మ వెంకట స్వామి అధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి, ఏకునాంపురం, తుమ్మకుంట గ్రామాల్లో రహదారుల వెంబడి మురుగు నీరు కాలువలు శుభ్రం చేయించి దోమలు రాకుండా లిక్విడ్ పిచికారీ చేశారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి అంటు వ్యాధులు నిర్మూలన, శుభ్రత పరిశుభ్రత గురించి వివరి ంచారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కామనబో యిన రమణమ్మ వెంకటస్వామి, కార్యదర్శి చినకోటేశ్వ రరావు, పంచాయతీ సిబ్బంది, వైద్యబృందం పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 100 అర్జీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగ్ గోల్ గ్రామంలో శుక్రవారం చేపట్టిన రెవెన్యూ సదస్సులో 100 అర్జీలు రైతులు నుంచి వచ్చినాయని మండల ఎం ఆర్ఓ బి జనార్ధన్ పేర్కొన్నారు అందులో పట్టాదారు పాస్ పుస్తకాలు కొరకు ఆన్లైన్లో మార్పిడి కోసం భూ సమస్యల కోసం అర్జీలు వచ్చినట్టు ఆయన తెలిపారు రెవెన్యూ సదస్సు ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు అయితే వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సర్వేరు బాబురావు వీఆర్వో బొబ్బిలి శీను గ్రామ మాజీ సర్పంచ్ పాతూరి కోటేశ్వరరా వు రైతులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వేణూతల కాటంరాజు- గంగా భవానిదేవస్థాన కమిటీ సమావేశం



పెద్దారవీడు, మేజర్‌న్యూస్. శ్రీశ్రీశ్రీ వేణూతల కాటంరాజు- గంగా భవాని దేవస్థానం నందు 11-11- 2024 తేదీన కార్తీక సోమవారం ఉదయం 10 గంటలకు కాటమరాజు దేవస్థాన కమిటీ ప్రత్యేక సమావేశం జరుగును. ఈ సమావేశము నకు కమిటీ సభ్యులు, ఆచార గ్రామ పెద్దలు, శాశ్వత సభ్యులు, యాదవ పెద్దలు, పూజారులు, కాటంరాజు సేవా సమితి సభ్యులు విధిగా హాజరై దేవస్థాన ప్రాంగణంలో చేపట్టవలసిన పనులపై పరిశీలన మరియు వారి సూచనలు, సలహాలను ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వంటశాల, రూములు ఏర్పాటు చేయదల్చుకున్నవారు గాని, అరుగులు కట్టదలసిన వారుగాని, కళ్యాణకట్ట షెడ్డు నిర్మాణం చేయదలచిన వారు, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కాదల్చుకున్న వారు గానీ తప్పనిసరిగా హాజరై అవకాశం పొందగలరు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అభివృద్ధి పనులపై తమరి యొక్క సలహాలు సూచనలు ఇచ్చి అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములు కావాల్సిందిగా పేరుపేరునా ఆహ్వానిస్తున్నాము.

## నేడు శివాలయం ప్రధమ వార్షికోత్సవం



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన. గుంటి గంగా సన్నిధిలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి వారి ప్రధమ వార్షిక మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. కావున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని. ఆలయ కమిటీ వారు తెలిపారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి: ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాతి అని, రైతులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.కనిగిరి పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు 25 శాతం సబ్సిడీతో శనగ విత్తనాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.అనంతరం పంట నూ ర్పిడి యంత్రాలను రైతులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల కోసం ఎంతమంది రైతులు వచ్చినా వారందరికీ కొరత లేకుండా విత్తనాలను పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు సంబ ంధించిన అవసరాలను తీర్చేందుకు యాక్షన్ ప్లాన్ తో వ్యవ సాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఏ మండలంలో రైతులకు ఏ అవసరం ఉం టుందో ముందుగానే గుర్తించి, వారికి కావలసిన ఎరువులు పురుగుమందులను అందించాలన్నారు .రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు వెనకబడిన కనిగిరి ప్రాం తానికి మేలు చేస్తారని ఆయనకు ఇక్కడ రైతుల సమస్య లను వివరించి ఏం కావాలన్నా మనం అడిగి తెచ్చుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఈవి రమణ ,మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,యంపిపి దంతులూరి ప్రకాశం ,జడ్పీటీసి మడతల కస్తూరిరెడ్డి ,కనిగిరి ,హెచ్ ఎమ్ పాడు మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు ,ఎస్ తిరుపతిరెడ్డి ,టీడీపి నాయకులు ఎమ్ చెంచిరెడ్డి ,యారవ శ్రీనివాసులు ,దొడ్డా వెంకట సుబ్బారెడ్డి ,కిషోర్ ఉన్నారు .

# నగదు బదిలీ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని నగదు బదలీ పద్ధతి ద్వారా లబ్దిదారులకు అందజేయడానికి సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల తాలూకు నగదు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడాన్నే నగదు బదలీ పద్ధతి అంటారు. నగదు బదిలీ ద్వారా పారదర్శకత మరియు జవా బుదారీతనం ఉంటుంది.వీటిని పొందడానికి ప్రతి లబ్ధిదా రుడు అంపసి ఎన్ పి సి ఐ మ్యాపర్ లో తమ ఆధార్ కి బ్యాంకు అకౌంట్ ను జతసీడింగ్ చేయవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం సుమారు 68 లక్షల మందికి ఎన్ పిసిఐ మ్యాపర్ లో ఆధార్ సీడింగ్ జరగలేద ని తెలుస్తుంది. వెంటనే వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవి డబ్ల్యూ సి మరియు వి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ ను ఆదేశించింది. పోస్ట్ ఆఫీసు నెట్వర్క్ దృష్టిలో ఉంచుకొని జివిడబ్ల్యువి మరియు వి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ వారు పెండింగ్ లో ఉన్న అందరికీ ఎన్ పి సి ఐ లింకు చేయమని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఆఫీసు ను కోరడం జరిగింది. మన రాష్ట్రం లో 10వేల పై చిలుకు పోస్ట్ ఆఫీసులు కలవు. తమ గ్రామం లోనే గ్రామ లేదా వార్డ్ సచివాలయాల వద్ద మా పోస్ట్ ఆఫీసు సిబ్బంది ద్వారా అకౌంట్ ఓపెనింగ్ సదస్సు(క్యాంప్) లను నిర్వహిస్తున్నాము. ఈ ఐ పి పి బి అకౌంట్ ఓపెన్ చేయటానికి కేవలం ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబరు సరిపోతుంది. ఎటువంటి జిరాక్స్ కాపీలు లేదా ఫోటో లు అవసరం లేదు. ఈ క్యాంప్ లను ఈ నెల 15వ తేది వరకు గ్రామ లేదా వార్డ్ సచివాల యాల వద్దనే నిర్వహించడం జరుగుతుంది.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని మెట్ట గౌడ వారి పాలెం లో శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విఘ్నేశ్వరుని హోమంతో ప్రారంభించి శాస్త్రవేత్తంగా, వేద పండితులతో స్వామివారి ప్రతిష్టను భక్తులు వైభవ వేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సిహెచ్ పద్మావతి స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ట సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి, కొనకాల రవి కిరణ్ 50 వేల 116 రూపాయలు స్వామివారి ప్రతిష్టకు విరాళంగా కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లాది రామకృష్ణ ,ఎం ఆర్ కే మూర్తి, దివి రాంబాబు , పేరం శంకర్ బాబు, శివ మాతయ్య, శ్రీనివాసరావు, దివి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, వేద పండితులు వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు.

## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డు లోని వెంకయ్య ఆశ్రమంలో చిలకలూ రిపేట వాస్తవ్యులు కీర్తిశేషులు మద్దిబోయిన వెంకటేష్ 7 వ వర్ధంతి సందర్భంగా వారి తండ్రి శ్రీ మద్ది బోయిన శివ (తెదేపా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు) తల్లి శ్రీమతి ఇందిర ,అన్నా వదిన లీల శ్రీనివాస్, ఊహదంపతులు. అక్క బావ ఈశ్వర ఆనంద్, వెంకట శ్రావణి దంపతులు, చిన్న అక్క మద్దిబోయిన సాయి తేజస్వి మరియు కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమం రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షులు మద్దు మాల కోటేశ్వ రరావు చేతుల మీదుగా నిర్వహిం చడం జరిగింది.

## గోకులం షెడ్లు పూర్తి చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: గోకులం షెడ్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసెఫ్ కుమార్. పేర్కొన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాల యం లో శుక్రవారం జరిగిన ఉపాధి సిబ్బంది సమీక్ష సమావే శం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలంలో 76 గోకు లం షెడ్లు మంజూరు కాగా, అందులో కేవలం తొమ్మిది మాత్రమే పనులు జరుగుతున్నందున మిగతా లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించి త్వరగా గోకులం షెడ్లు పనులు పూర్తి చేయాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా ఉపాధి సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తొలిత గోకులం షెడ్లను తన సిబ్బందితో ఆయన పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీడీవో ఆర్ దేవసేనకుమారి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వెంకట స్వామి ఒంగోలు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 12న జరుగుతున్నదని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు సమావేశం జరుగుతున్నదన్నారు.ఎంపీడీవో, తహసీ ల్దారు, ఈవోపీఆర్డీలు పాల్గొనే ఈ సమావేశానికి మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు,జడ్పీటిసి,తదితర గ్రామ సర్పంచులు కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె తెలిపారు.

## నేడు భట్టిప్రోలు పరిధిలో విద్యుత్‌కు అంతరాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు ఎస్ ఎస్ పరిధి లోని గ్రామాలలో శనివారం విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఇన్ ఛార్జి ఏఈఎం శాంతాకుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ లైన్ ల మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్తును నిలిపివేయడం జరుగుతుందని,ఈ అసౌకర్యాన్ని ప్రజలు గ్రహించి సహకరించాలని ఆమె కోరారు.

## ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయాలి



జరుగుమల్లి,మేజర్‌న్యూస్: పి ఎం ఏ వై మొదటి విడత మంజూరైన గృహాలు 2025 మార్చినాటికి పూర్తిచేయాలని హౌసింగ్ ఏఈ సింగ్ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా కామేపల్లి గ్రామంలో వివిధ స్థాయిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు లబ్ధిదారు లను పిలిపించి ఈ నిర్మాణం పనులు వేగవంతం చేపట్టాలని లేని పక్షాన బిల్లు లు నిలిపివేస్తారని లబ్ధిదారులకు పలు సలహాలు సూచనలతో పాటు నోటీసులు కూడా అందజేయడం జరిగిందని హౌసింగ్ ఏఈ సింగ్ పేర్కొన్నారు వీరి వెంట హౌసింగ్ వర్కు ఇన్స్పెక్టర్ మురళి పాల్గొన్నారు.

# మాల ధరించిన స్వాములకు సద్ది కార్యక్రమం ప్రారంభం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ప్రాంగణంలో మాల ధరించిన స్వాములకు సద్ది కార్యక్రమాన్ని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వర శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఈ సద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని ఆయన తెలిపారు. మాల ధరించిన స్వాములు అదరికీ 41 రోజులు సద్ది కార్యక్రమం నిర్వహిస్తాము అని ఆయన తెలిపారు. ఈ సద్ది కార్యక్ర మానికి సహాయ సహకారాలు అందిస్తున్న కమిటీ సభ్యులకు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు (బాలు) మరో ఉపాధ్యక్షులు నాగులు పున్నారావు, కార్యదర్శి ఉయ్యూరు రవీంద్రబాబు, కమిటీ సభ్యులు కట్ట శ్రీనివాసరావు, నాగ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డా. డోలా





కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గానికి చెందిన పలువురికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సిఎం ఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. శుక్రవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి వీటిని అందజేశారు. పొన్నలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన కర్నాటి చిన్న వెంకటరెడ్డికి రూ. 72,709, ముప్పిపాలెంకి చెందిన ఎనుముల బాలయ్యకు రూ.45,000, జరుగుమల్లి మండలం నరసింహ గోలుకు చెందిన పావురి బ్రహ్మయ్యకు రూ. 2,24,100 చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీలకతీతంగా అక్రమ కట్టడాలను తొలగింపు

**ట్రాఫిక్, ప్రజల ప్రయోజనాల కొరకే అక్రమ కట్టడాలు తొలగింపు**

**చిన్నచిన్న వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ఆలోచిస్తున్నాం**

**పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెల్లడి**




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ ప్రజల మరియు వాహనదారుల ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజల మేలు కొరకే మార్కాపురం పట్టణంలోని అక్రమ కట్టడాలను పార్టీలకతీతంగా స్థానిక అధికారుల సమక్షంలో తొలగించడం జరిగిందని శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు, ఆక్రమ తొలగింపు నా సొంత బంధువులైన గాని పార్టీలకతీతంగా స్థానిక స్థానిక అధికారుల సమక్షంలో తొలగించారన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా అధికారుల పర్యవేక్షణలో బంధుప్రీతి పార్టీల ప్రేమ ఏం లేకుండా ఆక్రమణలు తొలగించారని, జిల్లా ఏర్పాటులో భాగంగా విశాలమైన రోడ్లు అవసరం దృష్ట్యా కూడా నిష్పక్షపాతంగా అందరి ఆక్రమణలు అధికారులు తొలగించారు.మున్సిపాలిటీ పరిధిలోని కోట్ల రూపాయలతో ఇంటింటికి సాగర్ వాటర్ సరఫరా చేసేలా త్వరలో టెండర్లు ఏర్పాటు చేస్తామని, దూపాడు సాగర్ కెనాల్ నుండి మంచినీటి సరఫరాకు సెకండ్ పైప్ లైన్ కు ప్రణాళిక సిద్ధం చేశామని, పట్టణంలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని,మెడికల్ కాలేజీ పని ఆగిపోయిందని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారని పనులు త్వరలో ప్రారంభమవుతాయని, వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గానగంధర్వుడు ఎస్‌పి బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక మెయిన్ రోడ్డు నందు గల పోలీస్ స్టేషన్ వెలుపల భాగం లో ఉన్న ఘంటసాల విగ్రహం పక్కనే పడమర భాగంలో గానగంధర్వడు పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం టఎస్పీ బాలు) విగ్రహమును ఏర్పాటుకు శ్రీకారం చుడుతు శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు అభయ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు డా. మద్దాళి మాధవరావు శ్రీధర శర్మ చే పూజా కార్యక్రమం నిర్వహించారు. విగ్రహం ఏర్పాటు దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరుగుతున్నదని డా. మద్దాళి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీమకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్ర రావు, సోమా శేషాద్రి, సోమా వేణు, చింతలపూడి నాగేశ్వరరావు, శ్రీరాములు, గంగాధర్‌రావు పాల్గొన్నారు. చీమకుర్తిలో ఎస్.పీ.బాలసుబ్రహ్మణ చేయుచున్న సందర్భంగా అయ్యప్ప స్వాములు భవాని స్వాములు శివ స్వాములు, అర్చక స్వాములు, కళాకారులు, ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు, బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు డా.మద్దాళి ని అభినందించారు.

## వైభవంగా కనకదుర్గా భవాని అమ్మవారి కలశ ప్రతిష్ట మహోత్సవం



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తిలోని శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు వెలసియున్న శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి కలిశా ప్రతిష్ట మహోత్సవం ఉదయం 6 గంటల నుండి మండపారాధన అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన పూజా కార్యక్రమములు అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం సర్వ దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు సుంచు శ్రీనివాసరావు ధర్మపత్ని యశోద గార్లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 08.11.2024 నుండి1 5.11.2024 వరకు భవాని మాలధారణ జరుగుతుంది కార్యక్రమం లో భవాని గురుస్వామి సూది వెంకట్రావు మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు కోడిమేల సుబ్రహ్మణ్యం రాఘవేంద్ర శర్మ పూజారి గారు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**సంఘటనా స్థలం నుంచి కి.మీ. దిగువకు కొట్టుకొచ్చిన మృతదేహం**



అద్దంకి మేజర్ న్యూస్: ఈత సరదా కోసం గుండ్లకమ్మ నదిలోకి దిగి గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యమైంది. గురువారం సాయంత్రం గుండ్లకమ్మనదిలోకి దిగిన యువకుడి మృతదేహం శుక్రవారం మధ్యాహ్నం వెలుగు చూసింది. పోలీసు, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లు సహకారంతో వెతుకులాటజరిగింది. ఎస్‌ఐ షేక్ ఖాదర్ బాషా అందించిన సమాచారం మేరకు ఈత సరదా కోసం గుండ్లకమ్మ నదిలోకి దిగిన నలుగురు యువకుల్లో ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం భట్లపల్లి గ్రామానికి చెందిన తేలుకుట్ల నారాయణ (27) ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయాడు. ఈ సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. అప్పటి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు పోలీసు, అగ్నిమాపకశాఖ రిస్క్యూ బృందం, గజ ఈతగాళ్లు గాలింపు చేపట్టారు. వల సాయంతో సంఘటనా స్థలం నుంచి దక్షిణం వైపు కి.మీ. దూరం వెతికారు. చివరకు నర్రావారిపాలెం రేవు వద్ద మధ్యాహ్నానికి యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకుతరలించారు. మృతుని తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఖాదర్ భాషా తెలిపారు.

## కదిరిబాబురావు కళాశాల విద్యార్థుల సేవాకార్యక్రమాలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విద్యాభ్యాసన లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో మూడవరోజు శుక్రవారం శీలంవారిపల్లె గ్రామంలో సాంకేతిక పరిజ్ఞానంపై గ్రామస్థులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని పలువురు గ్రామస్థులకు విద్యార్థులకు ల్యాప్ టాప్,కంప్యూటర్ వినియోగం ఉపయోగాలు గురించి ప్రదర్శనగా వివరించారు.

ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.రఘుపతి, యన్ యస్ యస్ ప్రోగ్రాం ఇంచార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్య,అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి

**రాష్ట్రమంత్రి డాక్టర్ స్వామి**



కొండపి, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. తూర్పు నాయుడుపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది శుక్రవారం మంత్రి డాక్టర్ స్వామిని తన నివాసంలో మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎన్ వి సుధారాణి పాఠశాల విద్యార్థుల ప్రగతి నీ గురించి, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం గురించి మంత్రి డాక్టర్ స్వామికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్ది ఉత్తమఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు సత్ ప్రవర్తన తో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజర శాతాన్ని పెంచి అభివృద్ధి చేయాలని ఆ దిశగా ఉపాధ్యాయులందరూ సమిష్టి కృషితో అగ్రస్థానంలో నిలపాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి డాక్టర్ స్వామి తెలిపారు. ఉపాధ్యాయ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గోవులను పరిశీలించిన బిజెపి నాయకులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: హనుమాన్‌జంక్షన్ నుండి ఇతర రాష్ట్రాలకు అక్రమ తరలింపును కంభం దగ్గర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పళ్ళెం శ్రీనివాసులు, నాగేంద్ర, బజ్జీల శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఎస్ నాయకులు బాదం కళ్యాణ్, హిందూ సంఘాల నాయకులు అడ్డుకొని బేస్తవారి పోలీస్‌లకు అప్పచెప్పడం జరిగింది. వాటిని కంభం మార్కెట్ యార్డ్ లో వాటికి ఆవాసం కల్పించగా వాటిని పరిశీలించడం కోసం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,యువ నాయకులు కె కృష్ణ గోవులను అక్ర తరింపును అడ్డుకున్న బీజేపీ నాయకులను కలసి వారిని అభి నందించి గోవులను కాపాడడం ప్రతి హిందువు బాధ్యతగా భావించాలని కోరారు. అంతే కాకుండా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఇటువంటి అక్రమ తరలింపు లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అంతే కాకుండా ఈ ఆక్ర తరలుపుకు సహకరించిన వారిని గుర్తించి వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

## సిసి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన



పెద్ద దోర్నాల. మేజర్ న్యూస్: పెద్ద దోర్నాలగ్రామంలోని సప్తగిరి హెూటల్ పక్కన శుక్రవారం 5.లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణ పనులకు తెలుగుదేశంపార్టీ నాయకులు వల్లపునేని లాయర్ కాశయ్య. షేక్ . మంజూరు.రమేష్ గౌడు.శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ.గూడూరి. ఎరిక్షన్ బాబు ఆదేశాల ప్రకారం వారి సహకారంతో దోర్నాల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు గూడూరి. ఎరిక్షన్ బాబు. శాయశక్తుల కృషి చేస్తున్నారు అన్నారు. ఇటీవల కాలంలో గ్రామంలో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమిప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కటికల దానం. కటికల శ్రీనివాసరావు. తెల్లయ్య . తదితరులు పాల్గొన్నారు.


అద్దంకి నియోజకవర్గ ప్రజా నాయకుడు,
డైనమిక్ శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
జి. హనుమంతరావు
ఏ.ఈ.ఈ., పంచాయితీరాజ్
బల్లికురవ మండలం
కల్లూరి మాధవ్
ఏ.ఈ.ఈ., పంచాయితీరాజ్
బల్లికురవ మండలం


జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, నిత్య శ్రామికుడు,
పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి
అద్దంకి నియోజకవర్గ ప్రజా నాయకుడు
మా డైనమిక్ శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
దూళిపాళ్ళ హనుమంతరావు
టిడిపి నాయకులు, నక్కబొక్కలపాడు
దూళిపాళ్ళ వెంకటేశ్వరరావు
టిడిపి నాయకులు, నక్కబొక్కలపాడు
దూళిపాళ్ళ నాగార్జున
టిడిపి నాయకులు, నక్కబొక్కలపాడు
గోగినేని అమర్‌నాధ్
టిడిపి ప్రధాన కార్యదర్శి,
నక్కబొక్కలపాడు


ప్రజా పక్షపాతి, అభివృద్ధి ప్రధాత, నిత్యకృషీవలుడు, మన ప్రియతమ
ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
దేసు పద్మేష్
వైస్‌చైర్మన్
మాగులూరి తిరపతమ్మ - గోపి
4వ వార్డు కౌన్సిలర్
కంపా రజిని
6వ వార్డు కౌన్సిలర్
మొండితోక సీతమ్మ
7వ వార్డు కౌన్సిలర్
బొజ్జా వెంకటేశ్వర్లు
8 వ వార్డు కౌన్సిలర్
కొమ్మాలపాటి సుధీర్
10వ వార్డు కౌన్సిలర్
రంగిశెట్టి సుభాషిణి - లహరి
11వ వార్డు కౌన్సిలర్
అత్తులూరి రమేష్ బాబు
12వ వార్డు కౌన్సిలర్
గుంటూరు విజయలక్ష్మీ మాధవరావు
13 వ వార్డు కౌన్సిలర్ ADVOCATE B.A, L.L.B
షేక్ జహీరా జిలాని
14వ వార్డు కౌన్సిలర్
అంకం తేజశ్విని D/o నాగరాజు
15వ వార్డు కౌన్సిలర్
డి. రవీంద్ర, మున్సిపల్ కమీషనర్
అద్దంకి పురపాలకసంఘం
యేజండ్ల నాగరాజు
19వ వార్డు కౌన్సిలర్
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు

# బృహత్తర కార్యక్రమం ఉల్లాస్ : ఎంపీడీవో



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఉల్లాస్ ఓ బృహత్తర కార్యక్రమం అని ఎంపీడీవో జ్యోతి చెప్పారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని మండల పరిషత్ మీటింగ్ హాల్లో ఏపిఎం సుబ్బారావు అధ్యక్షతన ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోవి. జ్యోతి మాట్లాడుతూ ఉల్లాస కార్యక్రమం ప్రాథమిక అక్షరాస్యతయే కాకుండా ఆర్థిక డిజిటల్ లీగల్ అక్షరాస్యతలు కూడా నేర్పుతారన్నారు. ఇది డ్వాక్రా మహిళలకు మాత్రమే పరిమితం అని దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మండలంలోని కీర్తిపాడు, ఘుడియా పూడి, వెల్లంపల్లి, గుండ్లపల్లి, పెద్దకొత్త పల్లి,దొడ్డవరం, సీతారాంపురం, ఇనమన మెల్లూరు, లింగంగుంట, రాచవారిపాలెం గ్రామాల్లో ఉల్లాస కార్యక్రమం అమలు జరుగుతుందని చెప్పారు. వయోజన విద్య ఉపసంచాలకులు కీర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉల్లాస్ ప్రతి డ్వాక్రా మహిళ ఉపయోగించుకోవాలని, రోజుకు రెండు గంటలపాటు ఆరు నెలల వ్యవధిలో అమలు జరుగుతుందని తెలిపారు. తాను జిల్లావ్యాప్తంగా ఉల్లాస కార్యక్రమం అమలు తీర్పట్ల పర్యవేక్షణ చేస్తానని చెప్పారు. వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి సురేఖ మాట్లాడుతూ సెల్ఫోన్ ఉపయోగించుకునే విధానం వాడకం కాసేపు బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డివిజనల్ పర్యవేక్షకులు టీ. పోతురాజు, సీసీలు, ఆయా గ్రామాల్లోని చదువుకున్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంటవానిపల్లెలో ఫ్రైడే డ్రైడే, క్యాన్సర్, సీజనల్ డిసీజెస్ అవగాహన



పెద్ద దోర్నాల. మేజర్‌న్యూస్: దోర్నాల మండలంలోని కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధి లోని గంటవానిపల్లె గ్రామంలో సీజనల్ డిసీజెస్, ఫ్రైడే డ్రై డే,క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.రమేష్‌బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, కొర్రప్రోలు సూపర్వైజర్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని కోరారు. కూలర్ లు, టైర్లు, కొబ్బరిబోండాల్లా, ఫ్రిజ్ లు, లో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలని కూడా చెప్పారు. మలేరియా, డెంగ్యూ,చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పినారు ఎం.ఎల్ హెచ్ పి.ఎ.బాల గురవమ్మ మాట్లాడుతూ యూనివర్సల్ క్యాన్సర్ అవాహన, స్క్రీనింగ్ కార్యక్రమం సందర్భంగా పొగాకు, మద్యం సేవించటం మానుకోవాలని తద్వారా వచ్చు క్యాన్సర్‌ను నివారించ వచ్చు అని,క్యాన్సర్ శరీరం లో ఏ భాగాన కూడా రావచ్చునని కూడా చెప్పారు. కార్యమంలో ఏ.ఎన్.ఎం, ఆశా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడ్లూరు లో సిపిఎం ప్రజా పోరుయాత్ర



గుడ్లూరు మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నవంబరు 8 నుండి 14 వరకు సిపిఎం ప్రజాపోరు ఇచ్చిన పిలుపుమేరకు గుడ్లూరు సిపిఎం ఆధ్వర్యంలో ఇంటి ంటా ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సిపిఎం పార్టీ గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మనకు ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేశారని ఆ వాగ్దానాల అమలకు పూనుకోవడం లేదని ఆయన అన్నారు. ఉచితంగా పేదలకు కరెంటు ఇచ్చి తక్కువ ధరకే అందజేస్తామని చెప్పారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి 6000 కోట్లు రెండవసారి 11 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారవేసి ట్రూ అఫ్ చార్జీలు వసూలు చేయడం దారుణమని అన్నారు. ధరలు విపరీతంగా పెరిగాయి. మద్యం ప్రజల మధ్య అమ్ముతా ఉన్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఇసుక దందా ఎక్కువైపోయింది. క్రమంలో కరెంటు చార్జీలు పెంచకుండా ప్రజలకు అందించాలని, సరుకుల ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం గుడ్లూరు ఎమ్మెస్సార్ గిరిజన కాలనీవాసులు, మా పిల్లలు చదువుకోవడానికి ప్రాథమిక పాఠశాల కావాలని, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, గత నెల రోజుల నుండి మంచినీళ్లు రావడం లేదు అని సిపిఎం ప్రజా పోరుకు వాళ్లు విన్నవించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ నాయకులు జి స్టాలిన్, సుంకర విజయలక్ష్మి, సిపిఎం నాయకులు దా మా కృష్ణయ్య, ప్రజానాట్యమండలి నాయకులు, పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పోలు నారాయణ, రాపూరి మాల్యాద్రి, సిపిఎం ఏరియా నాయకులు వర్షినేని కృష్ణయ్య, వర్థి నేని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసు నమోదు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో 12సంవత్సరాల వయసు కలిగిన బాలికపై మద్దిపాడుకు చెందిన 30 సంవత్సరాలు వయసు కలిగిన జగదీష్ అసభ్యంగా ప్రవర్తించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి అంతం : సిఐ

### వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదు

### 2 టౌన్ పోలీసు స్టేషన్‌లో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధిని అంతం చేయగలమని టు టౌన్ సిఐ మెడ శ్రీనివాసరావు అన్నారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని అంటించుకొనే వ్యాధి అని హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి సుఖకుండా ప్రజలకు ఈ వ్యాధి అవగాహన కలిగించాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, గ్రో స్వచ్ఛంద హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఎస్కే పీర్ భాష అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గత ఆగస్టు 12 నుండి డిసెంబర్ 1 వరకు జరిగే 'మీకు తెలుసా...?' ఐఇసి అవగాహన కార్యక్రమంలో భాగంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళా పోలీసులకు స్థానిక పోలీసులకు హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టూ టౌన్ సీఐ మేరా శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి అనేది ఏ మార్గాల ద్వారా మనిషికి సంక్రమిస్తుందో దానిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేకాకుండా హెచ్‌ఐవి ఎయిడ్స్ బాధ్యతలు పట్ల వివక్షత చూపించకూడదని, వారి పట్ల ఆదరణ కలిగి ఉండాలని హెచ్‌ఐవి ఎయిడ్స్ నిర్మూలన కొరకు గ్రామస్థాయిలో సచివాలయాల పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు తీసుకెళ్లి ఏ ఒక్కరు కూడా హెచ్‌ఐవి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత పై మనవై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బివి సాగర్, ఏఎస్ఐ మాధవి, స్టేషన్ రైటర్ వెంకట్రావు, ఏ.ఎన్.ఎం డి. విజయలక్ష్మి, అవుట్రీచ్ వర్కర్స్ జె.భారతి, వి.అరుణ, ఆర్.భవాని, కె.మంగ పాల్గొన్నారు.

## సాగు పద్ధతులపై రైతులకు అవగాహన



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు గ్రామంలో మేలైన వ్యవసాయ సాగు పద్ధతులు పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగినది. రాము మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనల మేరకు సాగు చేసుకోవాలని ,రైతును శాస్త్రవేత్తగా చేయడమే దీని ఉద్దేశం అని తెలియజేసారు. మోపాడు గ్రామ పరిధిలో వరిరకం కె ఎన్ ఎం 1638 నారుమడి, నాట్లు వేస్తున్నారని, కావున రైతులు నారు నాటే వారం రోజుల ముందు నారుమడిలో ఒక సెంటులో 160గ్రాముల కర్బొఫ్యురెన్ 3జి గుళికలు వేసుకొని నాటు కొనినచో మోము పిప్పి పురుగు, ఉల్లికోడు నుండి కాపాడుకోవచ్చని సూచించారు. వరి నాటే ముందు చివరి దుక్కిలో యూరియా 50 కేజీలు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 150 కేజీలు లేదా డి ఎ పి 50 కేజీలు ,మ్యూరేట్ అఫ్ పొటాష్ 30 కేజీలు వేసుకోవాలని తెలియజేసారు. డ్రమ్ సీడర్ తో వేసిన వరి పొలాలను పరిశీలించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జె.జ్యోతి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సుడోమొనాస్ 10గ్రాములు లేదా కార్బన్ డైజిమ్1.5 గ్రాములు ఒక కేజి విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకొనినచో తెగుళ్ల బారి నుండి కాపాడుకోవచ్చని సూచించారు. కార్యక్ర మంలో ప్రకృతి వ్యవసాయ అధికారిని డి.ధనమ్మ ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ పి.మాధవ, కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మాయాంక్, మోపాడు గ్రామవ్యవసాయ సహాయకులు ఇ.రమణయ్య రైతులు పాల్గొన్నారు.

## పొగాకుకి బదులు ప్రత్యామ్యాయ పంటలు సాగు చేయాలి



జరుగుమల్లి మేజర్‌న్యూస్: రైతులు పొగాకుకి బదులు పత్య మాయ పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని నర్సింగోలు కొత్తపాలెం గ్రామాలలో రైతులకు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు పత్య మాయ పంటలకు సాగు చేసుకోవాలని రాబోయే రోజుల్లో మన వారి ఆరోగ్యం ఉండాలని అంటే చిరుధాన్యాల అవసరం ఎంతో ఉందని ఆయన తెలిపారు ప్రభుత్వం కూడా చిరుధాన్యాల సాగును ఎంతో పోస్తాయిస్తుందని మరోసారి రైతులకు గుర్తుచేశారు. అపరాలలో తీసుకువచ్చిన యాజమాన్యం పద్ధతుల గురించి సమగ్రంగా వివరించారు పొగాకు పంటకు పత్య మాయ సాగు చేసుకునే పంటలైన సెనగ మినుము మొదలైన పంటలలో విచ్చే రోజు నుండి కోత దశ వరకు అవసరమైన మేలైన విత్తనం ఎంపిక విత్తన శుద్ధి ఎరువుల యాజమాన్యం సమగ్ర సస్య రక్షణ చర్యలు గురించి విపులంగా రైతులకు వివరించడం జరిగిందన్నారు. రైతులకు సెనగ పేరులో ఎండు తెగుళ్ల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఈ శిక్షణలో అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి డి ఇబ్బందరెడ్డి తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సాయి కృష్ణ అశోక్ పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి హుండీ ఆదాయం 37,51,594



అద్దంకి, మేజర్ న్యూస్: అమెరికా, కెనడా, అరబ్ దేశాల కరెన్సీ అదనం. శింగర కొండ ప్రస న్నాంజనేయ స్వామి హుండీ ఆదాయం శుక్రవారం లెక్కిం చారు. ఉదయం 9.30 గంట లకు ప్రారంభమైన లెక్కింపు సాయంత్రం వరకు కొనసాగింది. ఆలయ సిబ్బంది తోపాటు ఔత్సాహిక మహిళాభక్తులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. సహాయకమిషనర్ ఎం. తిమ్మానాయుడు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్ వేణుగోపాలరావు, అర్చకులు కోట గిరిధర్ కిషోర్ పర్యవేక్షించారు. ఆలయంలోని అన్ని హుండీల్లోని కానుకలను నిఘా కెమేరా పర్యవేక్షణలో కార్యాలయ భవనం వద్ద లెక్కింపు జరిపారు. శుక్రవారం నాటి హుండీ ఆదాయం రూ.37,41,594లు వచ్చాయి. వీటి తోపాటు అమెరికా డాలర్లు-20, కెనడా కరెన్సీ 1. అరబ్ దేశాల కరెన్సీ 200లు ఇందులో ఉన్నాయి. వాటిని ప్రత్యేకంగా భద్రపరిచారు. ఈ ఏడాది జూలై మూడవ తేదీన 93 రోజులకు గాను హుండీ ఆదాయం లెక్కించగా రూ. 30,40,189లు సమకూరాయి. దీంతో గతంలో కంటే అదనంగా రూ.7,01,405 సమకూరినట్లు సహాయకమిషనర్ తెలిపారు.

## చేపల మార్కెట్‌ను సందర్శించిన మంత్రి స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని చేపల మార్కెట్‌ను శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సందర్శించారు. మార్కెట్లో చేపల విక్రయదారులు మార్కెట్ ఆవరణంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో కొనుగోలుదారులు ఆగి కొనుగోలు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందిస్తూ మార్కెట్ ఆవరణంలో పార్కింగ్ స్థలం కేటాయిస్తానని వారికి హామీ ఇచ్చారు. మరుగుదొడ్లను నిర్మిస్తామన్నారు. మార్కెట్ ఆవరణంలో చేపల వ్యర్థాలు చేరకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అపరిశుభ్ర వాతావరణం వల్ల వ్యాధులు ప్రబలతాయని, ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మించాల బ్రహ్మయ్య, చీమకుర్తి కృష్ణ చైత న్య, గాలి హరిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సుభాష్ రోడ్ నందు గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నాసాకిట్స్ శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.బాలాజీ, శ్రీనివాస్ అధ్యక్ష వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు హైస్కూల్ స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని అన్ని రంగాలలో మన దేశానికి అత్యుత్తమైన పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నాసాకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్.అనిల్ కుమార్, కోఆర్డినేట్ వీరాంజనేయులు, డీమ్ రవికుమార్, శీను, ఏవో వెంకటేశ్వర్లు, మునీర్, నాస ఇంచార్జ్ సింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థినిలు ఎంపిక



కొండేపి, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ కబడ్డీ పోటీలకు ఇద్దరు విద్యార్థినీలు ఎంపికైనట్లు కే.ఉప్పలపాడు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వి.సూసున్న కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఒంగోలులో డి.ఆర్.ఆర్.ఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలలో అండర్-14 విభాగంలో కే.రేష్మ శ్రీ, సిహెచ్ పుష్ప బిందు ఎన్నికయ్యారని అన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 9వ తేదీన బాపట్ల జిల్లా పిట్లవాని పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు పిడి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే పుల్లారావుని కలసిన తిరుపతి రావు

మార్టూరు, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావుని బిజెపి పార్టీ నాయకులు నలమాల తిరుపతిరావు చిలకలూరిపేట గృహ ప్రవేశానికి విచ్చేసిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పలు సమస్యలు గురించి చర్చించారు.

# అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో, వెల్ఫేర్ హాస్టల్‌లు, ఐసిడిఎస్ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో సదరు వార్డెన్లు ఉపాధ్యాయులు అవినీతికి పాల్పడితే ఈ మేరకు వారిపై కఠిన చర్యలకు సిఫార్సులు చేయబడునున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చింత విజయ ప్రతాపరెడ్డి హెచ్చరించారు. సంతనూతలపాడు లోని ఏపీ గురుకుల పాఠశాల, హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలు తదితర వాటిపై శుక్రవారం ఆయా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ఆయన మెనూపై సమీక్షించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ఆయా కేంద్రాల్లో ఉచిత భోజన సౌకర్యాలను కల్పిస్తున్నట్టు రాష్ట్ర చైర్మన్ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు, భోజనం అందించకపోతే వారిపై చర్యలు నిమిత్తం అధికారులకు సిఫార్సులు చేయనున్నట్టు చైర్మన్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు గత రెండు రోజులుగా ఒంగోలు, సంతనూతలపాడు, పెర్ణమిట్ట, చీమకుర్తి, కేంద్రాల్లో ప్రభుత్వ పాఠశాలలను, గిరిజన బాలురు వసతి కేంద్రం, ఏపీ గురుకుల పాఠశాల, ఐసిడిఎస్ కేంద్రాలను తాను తనిఖీ చేశానని పేర్కొన్నారు. ప్రభుత్వ హైస్కూల్లో, వెల్ఫేర్ హాస్టల్స్‌లో విద్యను అభ్యసించేవారు ముఖ్యంగా పేద విద్యార్థులని, వారికి మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న భోజనాన్ని సౌకర్యాలు విద్యా ర్థులు సద్వినియోగపరుచుకొని బాగా చదివి ఉన్నత శిఖరా లను అధిరోహించాలని రాష్ట్ర కమిషన్ ఫుడ్ చైర్మన్ సిహెచ్ విజయ్ ప్రతాపరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ ఓ పద్మశ్రీ, ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. మాధురి,సోషల్ వెల్ఫేర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జగన్నాధ రావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ గుణ వంశీ, తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్లు రియాజ్, మోనోసిన్ సిడిపివోలు ఫణి రాజ్ కుమారి, ఇవాంజెలి, ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.నాగేశ్వర రావు, ఎంఈఓ డి.వెంకా రెడ్డి, సంతనూతలపాడు హైస్కూల్ హెచ్.ఎం.ప్రమోద, పేర్నమిట్ట హైస్కూల్ హెచ్ఎం వి.పార్వతి శాంతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 2231 మందిపై బహిరంగ మద్యం సేవిస్తున్న కేసులు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరకే లభిస్తుండటంతో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది దానిపై జిల్లా ఎస్పీ కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేయడంతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నవంబర్ 08 గురువారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 80 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి వారిపై పోలీస్ శాఖకు సమాచారం అందించుటకొరకు టోల్ ఫ్రీ నెంబర్ లు డైల్ 100, 112 లను వినియోగించుకోవాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజాశాంతికి భంగం వాటిల్లకుండా వుండడానికి నిత్యం నిర్మానుష్యమైన ప్రదేశాలలో, బహిరంగ ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది గస్తీలు నిర్వహిస్తూ వుండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# భవన నిర్మాణ కార్మికుల ధర్నాకు సీపీఐ నాయకులు శ్రీధర్




బాపట్ల, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపునిచ్చారు బాపట్ల భవన నిర్మాణ కార్మికుల సంఘం. నవంబర్ 11న జరిగే ధర్నాకు సిపిఐ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్. బాపట్ల పట్టణం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ పవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి పునరుద్ధించాలని, 3200 క్లైములు వెంటనే పరిష్కరించాలని, భవన నిర్మాణానికి ఇసుక అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద 11వ తారీఖున జరుగు ధర్నాలో పాల్గొనాలని సిపిఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలోని సిపిఐ కార్యకర్తలు అందరూ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు మామిడిబత్తుల అశోక్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ పంపిణీని పరిశీలించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎలీషా ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ వద్ద పంపిణీ జరుగుతున్న దీపం 2 గ్యాస్ పంపిణీని శుక్రవారం స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడుతూ ఎంతమంది వినియోగదారులు కలిగి ఉన్నారు. ఈ కేవైసీలు స్థానికంగా చేస్తున్నారా లేదా డెలివరీ బాయ్‌ల ద్వారా ఇంటి వద్దనే చేస్తున్నారా, అలాగే దీపం 2 పథకానికి సంబంధించిన సూచనలు టోల్ ఫ్రీ నెంబర్ కంట్రోల్ రూమ్ నెంబర్లను ఏర్పాటు చేసింది పరిశీలించడం జరిగింది. స్థానిక డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఎటువంటి సమస్యలు లేవని అయితే జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాలలో వచ్చిన ఫిర్యాదులను బట్టి అన్ని ఏజెన్సీలను పరిశీలించి అక్కడ కొరతగా ఉన్న ఏర్పాట్లను చక్కబెట్టే దిశగా తాము పరిశీలనకు వచ్చినట్టు తెలియజేశారు. అలాగే వినియోగదారులు అందరు కూడా కొమరోలు మండలంలో ఎక్కువగా గిద్దలూరు ఏజెన్సీకి సంబంధించిన వినియోగదారులు ఉన్నందున గిద్దలూరు కి వెళ్లేవారు కూడా అక్కడ ఈకేవైసిల పేరుతో, పైపుల పేరుతో నగదు వసూలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అలాగే ఏజెన్సీల వద్ద సూచనల బోర్డులో టోల్ ఫ్రీ, కంట్రోల్ రూమ్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని వాటికి కూడా ఫిర్యాదు చేయవచ్చు అని తెలియజేశారు. తాసిల్దార్ వెంట డిప్యూటీ తహసిల్దార్ వెంకటయ్య, స్థానిక వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుపై దాడులు



కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఊస శ్రీకాంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 08 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొం డారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపు లు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగిఉన్నా, అమ్మినా ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరా రు. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## త్వరలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం లో పౌర సమాఖ్య సంస్థల ప్రతినిధులు మునిసి పల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణం లో వాడుకలో ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని వారు కోరారు.త్వరలోనే పురపాలక సంఘ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం దిశగా చర్యలు తీసుకుంటా మని వారికి కమీషనర్ తెలిపారు.కలిసిన వారిలో పౌర సమాఖ్య అధ్యక్షులు కె.విజ యకుమార్, కార్యదర్శి కె. రమణ కుమా ర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ శరత్ బోస్, కోశాధికారి జి. వెంకటేశ్వర్లు ఉన్నారు.

## లంక గ్రామంలోని మినుము పంట ఆశాజనకం



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని లంకగ్రామాల్లోని మినుము పైరు ఆశాజనకంగా ఉందని మండల వ్యవసాయ అధికారి అర్.వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం లంక గ్రామాల్లోని మినుము పైరును రైతుల తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పైరు లో పల్లాకు తెగులు సోకిన పొలాలు ఎక్కడ కనిపించలేదన్నారు .

## పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం కె.వి పాలెం గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి. వి. భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ మరియు మినుము సాగు చేసుకోవాలని చూచించారు. రైతులు పొగాకు సాగు తగ్గించు కోవాలని తక్కువ పెట్టు బడి తో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.శనగ పంట వేసే రైతులు ట్రైకో డెర్మ వీరి డి 8-10 గ్రాములు లేదా విటావా క్స్ 3 గ్రాములు 1 కేజీ విత్తనానికి వాడాలి. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తి చెందకుండా పారిశుధ్య చర్యలు



చందకొండ, మేజర్‌న్యూస్: దోమల ఉధృతితో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చందకొండ గ్రామ సర్పంచ్ కోటా శివ లక్ష్మి పారిశుధ్య చర్యలు చేపట్టారు పరిశుధ్ధ కార్మికులు సిబ్బందితో గ్రామంలోని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి గ్రామంలో ఫాగింగ్ చేపట్టారు. మురుగు కాలువల్లో దోమలు వ్యాప్తి చెందుతూ సీజనల్ జ్వరాలు వ్యాప్తి చెం దుతు న్నాయి. దీంతో గ్రామ పంచాయతీ ముందస్తు చర్య లు చేపట్టింది. పంచాయతీ పరిధి లోని అన్నివీధుల్లో దోమల నివారణ మందు ఫాగింగ్ చేపట్టారు. గ్రామంలో డెంగ్యూ జ్వరాలు నమోదు కావడంతో ఎంపీడీవో కే సుందర్రామయ్య ఆదేశాలతో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు.

## 10న బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో వన భోజనాలు

చీమకుర్తి, మేజరన్యూస్: 10వ తేదీ రామతీర్థంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం బ్రాహ్మణ అన్నదానసత్రం నందు కార్తీక వనభోజనాలు జరుగును. కావున బ్రాహ్మణ సోదర సోదరీమణులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము. ఉదయం 9.00.గంటలనుండి గణపతి పూజ, గణపతి హోమం, రుద్రాభిషేకం, రుద్రాహోమం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చీమకుర్తి బ్రాహ్మణ సేవా సమితి ప్రెసిడెంట్, నెలబోట్ల. రామకృష్ణ శాస్త్రి, సెక్రటరీ, కమల మోహన్ రావు,కార్యనిర్వాహకులు చదలపాక. ప్రసాద రావు, రాచపూడి. సీతాపతి రావు, అల్లూరి. మనోజ్ కుమార్,.పరంకుశలో శ్రీనివాస మూర్తి తెలిపారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098పై పాఠశాల విద్యార్థులకు అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098పై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.యం రసూల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ బాలల హక్కులు, బాలల అక్రమ రవాణా గురించి వివరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాల కొరకు ఎదురుచూస్తున్న ప్రజలు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలవుతున్నప్పటికి ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలు ఎప్పుడు అందుతాయని ప్రజలు ఎదురుచూడాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు విమర్శించారు. శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటిదాకా పెద్దగా ఆర్థిక భారం పడని హామీలపైనే ప్రభుత్వం దృష్టి సాధించింది తప్ప,కీలకమైన పేదల గృహ నిర్మాణం,తల్లికి వందనం, మహాశక్తి పథకాల కోసం జనం ఎదురుచూస్తున్నారని,ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు లబ్ధి చేకూరే పథకాలను తక్షణం అమలు చేయాలని వరికూటి అశోక్ బాబు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇబ్బడి ముబ్బడిగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసగిస్తున్నారని అశోక్ బాబు పేర్కొ న్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల గృహ నిర్మాణానికి పెద్ద పీట వేసి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందించారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే రూరల్ లో మూడు సెంట్లు, అర్బన్‌లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలా లు ఇస్తామని టీడీపీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు అదేవి ధంగా గృహ నిర్మాణానికి ఇచ్చే సాయాన్ని రూ.4.5 లక్షలకు పెంచుతా మని వెల్లడించి నేడు ఆ ఊసెత్తడం లేదని పేర్కొ న్నారు. జగన్ ప్రభుత్వంలో పేద వర్గాలకు అనేక పథకాల ద్వారా డి బి టి ద్వారా పథకాల సొమ్ము బ్యాంకుల్లో వేస్తే బ్యాంకులు నిండా జనాలు ఉండేవారని,చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత పథకాలు లేవు బ్యాంకుల వద్ద ప్రజలు ఉండటం లేదని ఎద్దేవా చేశారు.

# ప్రజా పోరు ధర్నాను జయప్రదం చేయండి



వెలిగండ, మేజర్‌న్యూస్: ప్రజా పోరు నవంబర్ 8 నుంచి 14 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికైజరిగే ప్రజా పోరు ధర్నాను జయప్రదం చేయాలని శుక్రవారం వెలిగండ్ల మండల కేంద్రంలో ప్రజా పోరు పాంప్లెట్స్ ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరిగినదని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నెల రోజులలో కూరగాయలు నిత్యవసర వస్తువులు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగాయని పండగల సందర్భంగా కొనుగోలు చేసితిందామన్నా కొనలేకచాలా ఇబ్బందులు పడ్డారని, దానికి అనుగుణంగా రేషన్ షాపుల ద్వారా కేరళ తరహాలో 14 రకాల నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువతకు నిరాశ కలిగిడీఎస్సీ వాయిదా పడిందని, గ్రూప్ వన్ గ్రూప్ టు అగమ్యగోచరంగా తయారైందని ,కోచింగ్ తీసుకున్న యువత అయోమయంలో పడి డబ్బులు పోగొట్టుకొని ఇబ్బంది పడుతున్నారని వెంటనే పోస్టు విడుదల చేయాలని వారు అన్నారు. రాష్ట్రంలో మహిళలు ,పిల్లలపై , అనగారి వర్గాలపైఅ త్యాచారాలు పెరుగుతున్నాయని ఆచూకీ కనబడని ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందని గత ప్రభుత్వానికి భిన్నమైన పాలన అందిస్తామన్న కూటమి ప్రభుత్వం చెప్పిన అంశాలుఅమలు లోకి తేవాలని, మద్యం బెల్టు మాఫియాలు పెరిగిపోతు న్నాయని, ఉచిత ఇసుక విధానము నేటికీ అమలులోకి రాలే దని, భవన నిర్మాణ కార్మికులకు నెలలో 10, 15 రోజుల కన్నా పనులు దొరకలేదని,రవాణా వాహన యజమానులు, నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనివారన్నారు.

## డిజిపి ద్వారకా తిరుమలరావుకు వైయస్ జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైయస్ షర్మిల వైయస్ రాజశేఖరరెడ్డి కి పుట్టలేదని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వైయస్ భారతి రెడ్డి కి సహాయకుడుగా ఉన్న పులివెందుల కు చెందిన వర్రె రవీంద్రారెడ్డి ని కడప జిల్లా పోలీసులు అరెస్టు చేసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ద్వారకా తిరుమలరావును, తిరుపతి యస్.పి సుబ్బారాయుడు ను సప్త సముద్రాలు దాటినా మిమ్ములను వదలను అని జగన్ బ్లాక్ మెయిల్ చేయడం సిగ్గుచేటని, పోలీసు వ్యవస్థను అవమానానికి గురి చేసిన జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని సౌత్ ఇండియా కాపు అసోయేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ నిజాయితీగా,సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులును బిసి సామాజిక వర్గానికి చెందిన ద్వారక తిరుమలరావు ను,కాపు సామాజిక వర్గానికి చెందిన సుబ్బారాయుడు ను కించ పరిచిన నిన్ను రాజకీయ సమాధి చేస్తామని శ్రీనివాసరావు హెచ్చరించారు.జగన్ పాలన లో పోలీస్ అధికారులను కిడ్నాప్ చేయడానికి ఉపయోగిం చి, కేసులు నమోదు చేయించిన కారణంగా, వారు నేడు సస్పెండ్ అయ్యారని, కొందరు జైలు శిక్ష అనుభవిస్తున్నారన్నారని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌ల మీద తప్పుడు ప్రచారం చేసిన 307 కేసు లు ఉన్న గుంటూరు జిల్లా జగన్ సోషల్ మీడియా హెడ్ వెం కటరెడ్డిని అరెస్ట్ చేయడం అన్యాయమని జగన్ చెప్పడం, జగన్‌లో ఉన్న నేర చరిత్ర బయటప డిందని శ్రీనివాసరావు చెప్పారు.రాష్ట్రంలో కులాలు మధ్య చిచ్చు పెట్టడానికి లక్ష మంది సైకో సోషల్ మీడియా ముఠాను ఏర్పాటు చేసిన జగన్‌ను అరెస్ట్ చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లను శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సిఎం గా ఉన్న మర్రి చెన్నారెడ్డి ని తొలగి ంచాలని, వైయస్ రాజశేఖర్ రెడ్డి సిఎం పదవి కోసం హైద రాబాదులో హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టి 400 మంది మరణానికి కారణమయ్యారని శ్రీనివాసరావు గుర్తుచేశారు.

# మెండుగా నాయకుల మధ్య సమన్వయం: నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో కూటమి బంధం నాయకుల మధ్య దృఢంగా ఉందని కార్యకర్తల మధ్య సమన్వయ లోపం ఉందని దానిని సరిది ద్దుకొని కూటమి బంధాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు బాపట్ల జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ. బాపట్ల పట్టణం చిలు రోడ్డు జానసేన పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో నామన మాట్లా డుతూ ఈ నెల 15వ తారీకు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహిస్తున్న జనసేన పార్టీ అన్నసంతర్పణ కార్య క్రమానికి పెద్ద ఎత్తున నియోజకవర్గం నుండి కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొని విజయవంతం చేయా లని కోరారు బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ. అలాగే సామాజిక మధ్యమాలలో గత రెండు రోజులుగా సూర్యలంక సముద్ర తీరాన ముఖ ద్వారం వద్ద కుడి చేతి పక్కన కూటమి బంధం బలపరుస్తూ ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఫ్లెక్సీ తొలగించి తెలుగుదేశం పార్టీ బ్యానర్ ఏర్పాటు చేశారని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వం ఫ్లెక్సీలు అక్కడ ఏర్పాటు చేయడం ఆన వాయితీ అని ఈ ఫ్లెక్సీ వివాదానికి కారకులైన జనసేన పార్టీ చోటా నాయకులు కార్యకర్తల అత్యుత్సా హంతో బ్యానర్ వివాదం పెద్ద ఎత్తున అగ్నిగుండంలా అంటుకుందని. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు నరేంద్ర వర్మ కూటమి బంధం బలపడే విధంగా సమన్వయం చేసుకుంటూ మూడు పార్టీలతో ముందుకు సాగుతున్నారని ఇలాంటి చర్యల వల్ల కూటమి బంధానికి ఎటువంటి మచ్చ రాదని ఏదో నాలుగు పత్రికల్లో రాసినంత మాత్రాన మేము విడిపోమని. మా పొత్తులు మాకు ఉన్నాయని ఇకనుండి అయినా జనసేన కార్యకర్తలు గానీ చోటా నాయకులు గాని కూటమి బంధాన్ని బలపరిచే విధంగా కార్యక్రమాలు చర్యలు ఉండాలే కానీ బలహీనపడే విధంగా చేయకూడదని ఆదేశాలు పత్రిక ముఖంగా జారీ చేశారు.

## కాలువలో గుర్తుతెలియని దేహం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం నందు గల పజేటి కాలువ నందు మగ వ్యక్తి శవం కొట్టికొని వచ్చినట్లు గ్రామస్తుల ద్వార తెలుసుకొని, చెరువు జమ్ముల పాలెం వీఆర్వో వెళ్లి చూడగ సుమారు 35- 40 సం ల మధ్య వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి శవం కాలువ లో వుండి, గుర్తుపట్టలేని స్థితి లో ఉన్నందున తదుపరి చర్యలకు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు రూరల్ సీఐ గంగాధర్.

## వివాహ వేడుకల్లో మంత్రి స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం మండల పరిధిలోని పాత సింగరాయ కొండ పంచాయితీ ఎస్సీ కాలనీకి చెందిన బొడ్డు అనిల్ వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులైన బొడ్డు గోపి, వెంకటరమణలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మించాల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, పాత సింగరాయకొండ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవులపై మీకు జాలి కూడా లేదా....?



కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని కంభంలో గోవులను ఎంతో ప్రేమ తో చూసుకోకపోగా వాటిని రోడ్లపై వదిలేసిన యజమానులు. కంభం పట్టణంలోని సినిమా హాలు సెంటరులో రోడ్లపై తిరుగుతూ సరైన ఆహారం లేక ఏమి తినాలో తెలియక రోడ్లపై విసిరేసిన ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, టీ కప్పులు తిని వాటిని జీర్ణించుకోలేక పోతున్న మూగ జీవులు. వీటిని పట్టించుకొనే వాళ్లే లేరు. రోడ్లపై ఉన్న ఇతర పదార్థాలు తిని గోవుల శరీరంపై బొబ్బలు వచ్చి పుండ్లుగా మారిపోయినా గోవులను పట్టించుకొనే వాళ్లే లేరని ఇలాగే వదిలేస్తే మిగతా గోవులు కూడా ఇలాగే అనారోగ్యానికి గురవుతాయని గోవులను రక్షించుకోవటం మీ భాధ్యత కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటిని చూస్తే మాకే జాలి కలుగుతుందని వీటి యజమానులు ఎక్కడ ఉన్నా వెంటనే గోవులను ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించాలని స్థానిక ప్రజలు గోవుల యజమానులను కోరుతున్నారు.

# గుంటి గంగమ్మ తల్లి దేవాలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన నూకసాని బాలాజీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగమ్మ దేవాలయ పరిసరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ పరిశీలిం చారు. ఆలయ ప్రాంగణంలోని పాత శివాలయం దగ్గర నుంచి ఉన్న కోనేరుని పరిశీలించి కోనేరులో వచ్చే నీరుని సైడ్‌వాల్ నిర్మించి పార్కుగా అభివృద్ధి చేయుటకు అన్ని విధాలుగా వనరులు ఉన్నాయన్నారు. ఆదివారం అమ్మ వారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు రావడం జరుగుతుందని గ్రామ ప్రజలు తెలి పారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో పార్కు నిర్మించి ప్రజలకు ఆహ్లా దకరమైన వాతావరణం చేయుటకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి గుంటి గంగమ్మ దేవాలయ పరిసర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. నూతన శివాలయాన్ని సందర్శించి పురాతన శిలాఫలకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి పార్లమెంటు కార్యవర్గ సభ్యులు వల్లభనేని సుబ్బయ్య. శాగం కొండారెడ్డి పిన్నికి రమేష్ బాబు రాచకొండ వెంకట్రావు. సమర అది నారాయణరెడ్డి. యాతం శ్రీనివాసరెడ్డి సోమా ఆంజనేయులు సానే సురేష్ పాల్గొన్నారు

# 12న ఏకేయూలో ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ: మండే హర్షప్రీతందేవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రకేసరి యూనివర్శిటీ పరిధిలో గల ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని డిగ్రీ కళాశాలలో ఉన్న 60 ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లకి ఈ నెల 12వ తేదీన ఆంధ్ర కేసరి యూని వర్శిటీలోని సమావేశపు హాలు నందు 'మై భారత్ పోర్టల్ అవేర్నెస్' కార్యక్రమంపై అవగాహనా కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్.విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, గౌరవఅతిథిగా హైద రాబాదులోని ఎన్.ఎస్.ఎస్ ప్రాంతీయ కార్యాలయానికి చెందిన రీజినల్ కో ఆర్డినేటర్ ఎం.రామకృష్ణ, అతిథులుగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి తదితరులు హాజరు కానున్నారు. అంతే కాకుండా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఆంధ్రా యూనివర్శిటీ ఎన్.ఎస్. ఎస్.విభాగం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.హరనాథ్, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ కే.తేజోమూర్తి తదితరులు హాజరవు తున్నారు.

## 10న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 10వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11కి దర్శిలోని టి.టి.డి కల్యాణ మంటపం శంఖుస్థాపన కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్ర మాలలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11వ తేదీన 7.30కి మాగుంట కార్యా లయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 8 గంటలకు ఒంగోలులో రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి నిర్వహించు పార్వతి పరమేశ్వరుల దర్బాల సేవ కార్యక్రమంలో పాల్గొంటారు. 9 గంటలకు ఒంగోలు సెయింట్ థెరిసా చర్చి ఎదురగా నున్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పుష్ప మాలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఒంగోలు సంతపేటలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి నిర్వహించు పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారు. 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## ప్రత్తిపాటి పుల్లారావుని కలిసిన తిరుపతిరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: చిలక లూరిపేట నియోజక వర్గ శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావుని బిజెపి పార్టీ నాయకులు నలమాల తిరుపతిరావు చిలకలూరిపేట గృహ ప్రవేశానికి విచ్చేసిన ఆయ నను మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు గురించి చర్చించారు.

## పేస్‌లో 'టెస్టింగ్ అండ్ కమిషనింగ్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్'పై గెస్ట్ లెక్చర్



టంగుటూరు, మేజర్‌న్యూస్ : పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 'టెస్టింగ్ అండ్ కమిషనింగ్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్' మీద ట్రిపుల్ ఈ చదువుత్ను విద్యార్ధులకు గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడలో టి.వి.యల్ ఎలక్ట్రికల్స్‌లో సీనియర్ ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పని చేస్తున్న యం. శివరాజ్ హాజరైయ్యారు. ఆయన తన ప్రసంగంలో మాట్లాడుతూ ఎలక్ట్రిక్‌లో పరికరాలను ఎలా పరీక్షించాలో, ఎలా ప్రారంభించాలో వివరించారు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా. మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. ఎలక్ట్రికల్ పరికరాల వినియోగం పట్ల విద్యార్ధులు అవగాహన కలిగి ఉండాలని విద్యార్ధులకు సూచించారు. ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ విద్యార్ధుల్లో అవగాహన పెంచుతుందని పేర్కొన్నారు. అదే విధంగా కళాశాలో ప్రిన్సిపల్ డా. మూర్తి పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి గెస్ట్ లెక్చర్ విద్యార్ధులకు ఎంతో అవసరమని ఎలక్ట్రికల్ పరికరాల పట్ల అవగాహన అవసరమని తెలిపారు. తద్వారా సమర్ధవంతమైన ఎలక్ట్రికల్ ఇంజనీరుగా కొనసాగవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఈ విభాగాధిపతి బి. నాగరాజు, కో- ఆర్డినేటర్ కె. సౌజన్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్ధులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డి పల్లెలో 88శాతం టిడిపి సభ్యత్వం నమోదు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయితీలోని ఆవులవారిపల్లి, ఎలికవారిపల్లి గ్రామాలలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం 88 నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూడలి అరుణ, దశరథ మండల ఐటీడీపీ నాయకులు కూడలి రోశయ్య, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నేడు అద్దంకి నుంచి బ్రహ్మంగారి మఠం ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభం

### నూతన బస్సు ఏర్పాటుపై విశ్వబ్రాహ్మణుల హర్షం




అద్దంకి మేజర్ న్యూస్: అద్దంకి డిపో నుండి బ్రహ్మంగారిమఠంకు నూతన ఎక్స్ప్రెస్ సర్వీస్‌ను శనివారం ఉదయం ప్రారంభించనున్నారు. బ్రహ్మంగారి మఠంకు బస్ సర్వీసు ఏర్పాటు చేయడం పట్ల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఆ మేరకు శుక్రవారం సాయంత్రం డిపో మేనేజర్ రామ్మోహన్‌రావును కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కొండముది బాపూజీ మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠంకు బస్సు ఏర్పాటు విషయమై మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు గతంలో వినతిపత్రం అందజేసి ఉన్నామని ఆయన చొరవతో నూతన బస్సు ఏర్పాటు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 5:30 కు అద్దంకి నుంచి బయలుదేరిన బస్సు ముండ్లమూరు దర్శి, పొదిలి, బేస్తవారిపేట కంభం, పోరుమామిళ్ల మీదగా ఉదయం 11గంటలకు బ్రహ్మంగారిమఠం చేరుకుంటుందని అనంతరం 12గంటలకు అక్కడ బయలుదేరి సాయంత్రం 5:30కి అద్దంకి వస్తుందని డిపో మేనేజర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొండముది బాపూజీ, చింతలపూడి వీరయ్య, ఏల్చూరి గోపి, బోగోలు సుబ్బారావు, కొండముది ఆంజనేయులు, తక్కెళ్ళపాటి నాగేంద్రప్రసాద్, అనంతు రమణ,అద్దంకి హరి పలువురు విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు డిపో మేనేజర్ రామ్మోహన్రావును పూలమాలవేసి శాలువాతో సత్కరించారు.

## చాగొల్లులో రీసర్వేపై రెవెన్యూ గ్రామసభ

ఉలవపాడు మేజర్ న్యూస్ మండలంలోని చాగొల్లు గ్రామ సర్పంచ్ లేళ్ళపల్లి లతా చంద్రశేఖర్ అధ్యక్షతన శుక్రవారం రెవె న్యూ గ్రామసభ నిర్వహించారు.భూముల రీసర్వేలో జరిగిన అవకతవకలపై ఈ సభలో అధికారులు రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.రైతుల నుంచి 50 ఫిర్యాదులు అందాయని మండల తహశీల్దార్ వి లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో భూ సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో మాట్లా డి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తహశీ ల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారు లు,అర్జీదారులు పాల్గొన్నారు.

## ముప్పాళ్లపాడులో టిడిపి సభ్యత్వ నమోదు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పల పాడు గ్రామంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగుదేశంపార్టీ నాయకులు కోటపాటి శేషయ్య అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పని చేసిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో దిశనం వెంకటేశ్వర రెడ్డి, కంచం గురుస్వామి, ఐటీడీపీ నాయకులు కనకరాజు, గూడూరి నెహెమ్యా, సామ్యూల్, గంగవరపు చిన్న, కోలా తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలను అభినందించిన వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రారెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: ఇది పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ప్రశంసించారు. శుక్రవారం పొదిలికి ఇచ్చేసిన సందర్భంగా యూనిట్ చేసిన కార్యక్రమాలను వారు అభినందించారు. రాష్ట్రంలోనే పొదిలి శాఖ ఆదర్శంగా ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగేశ్వరరావు, కే.ఎలమందారెడ్డి, డైరెక్టర్స్ పార్ధసారథి, బీవీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బయటకు పంపించేస్తా మీ దిక్కున చోట చెప్పుకోండి: వార్డెన్ గోవింద్




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో 35 మంది విద్యార్థులు ఉన్న ఎస్ టి ఎస్ డబ్ల్యు బాల సంక్షేమ వసతి గృహం సంజీవ్ గాంధీ కాలనీ నందు విధులు నిర్వహిస్తూ వార్డెన్ గోవింద్ అన్ని అరకురా వసతులు కల్పిస్తున్నారని రేషన్ బియ్యం తో అన్నం వండుతున్నారని అవి సహించక విద్యార్థులు 5 రూపాయలు పెట్టి అన్నా క్యాంటీన్లో భోజనం చేస్తున్నామని అవి కూడా దొరక్కపోతే ఎలక్ట్రికల్ కుక్కర్ తో అన్నం వండుకొని బయట విక్రయి ంచేటువంటి కూరలు పచ్చళ్ళు కొనుక్కొని తెచ్చుకొని తింటూ కాలం వెల్లబుచ్చుతున్నామని అన్నారు. ప్రభుత్వం మాకు కల్పించినటువంటి సౌకర్యాలు అమలు కావట్లేదు అని విద్యార్థులు హాస్టల్ వార్డెన్ గోవిందను ప్రశ్నించగా బయటికి తరిమేస్తాను మీ దిక్కున చోటు చెప్పుకోండి అని బెదిరిస్తున్నాడని పై అధికారులు నేను ఎంత చెప్తే అంత మీ గోడు వినేవాడు ఉండడు అంటూ బెదిరిస్తున్నాడని వాపోతున్నారు.దిక్కుతోచని స్థితిలో వారికి అండగా సిపిఐ పార్టీ ఉంటుందని భావించి పార్టీ నాయకుడు జెల్డి భాగ్య శ్రీధర్‌కు విన్నవించుకోగా వెంటనే స్పందించి హాస్టల్ను సందర్శించి తనిఖీ చేసి భోజనం చేశారు. భోజనం పట్ల మిశ్రమ స్పందన తెలియ పరిచారు.డి టి డబ్ల్యూ అధికారి ప్రకాశ్‌కు తెలియజేయగా దీనిపై మాకు అంతకుముందే ఫిర్యాదు అనిందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని వారంలో వార్డెన్‌ను మార్చేసి అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. యుద్ధ ప్రాతి పదికన వార్డెన్‌ని మార్చాలంటే ఆ అధికారాలు మాకు లేవని గుంటూరు నందు ఉన్న నోడల్ ఆఫీసర్‌కు ఉంటాయని మీరు ఇచ్చిన ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపి పై అధికారులకు నివేదిక సమర్పి స్తానని తెలి పారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువు తీరిన శ్రీవారి ఉత్సవమూర్తులకు భక్తులు భక్త్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులోని ఆశ్రమం రోడ్డు నందు పది లక్ష ల రూపాయలు వ్యయం కాగల సీసీ రోడ్డుకు శుక్రవారం మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచా యతీ రాజ్ ఏఈ పి.వీరాంజనేయులు, సంతనూతలపాడు ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం.పావని, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రావులపల్లి వెంకట సురేష్ బాబు, బిజెపి నాయ కు లు మనం రామారావు, టిడిపి నాయ కు లు మందాడి సతీష్, నల్లగట్ల సుబ్బారావు, చిలకపాడు పంచాయతీ కార్యద ర్శి రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించండి

- పిలిచి అవమానించకండి
- జడ్పీటీసీ మడతల ఆవేదన
- కుర్చీ కోసం కాకుండా రైతుల సమస్యలపై ప్రశ్నించండి - ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటో కాల్ పాటించక పోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని జడ్పీటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి తెలిపారు. శుక్రవారం కనిగిరి వ్యవసాయ కార్యాలయం వద్ద రాయితీ శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పక్కన టీడీపి నాయకులకు కుర్చీ వేశారు. తనను మాత్రం చివర్లో కూర్చో పెట్టి అధికారులు అవమాన పరచారని జడ్పిటీసి కస్తూరి రెడ్డి వాపోయారు. ఇలాంటి కార్యక్రమాలకు తనను పిలవక పోయినా పర్వాలేదు కానీ పిలిచి అవమానించ వద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి జోక్యం చేసికొని కుర్చీ కోసం కాకుండా రైతుల సమస్యలపై ప్రశ్నించాలని జడ్పిటీసికి సూచించారు. ప్రజల మద్దతుతో వచ్చిన మనం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామని తెలిపారు. మేమే ప్రజల మధ్యలో కూర్చుంటాం మీరే పైన కూర్చోండని ఎక్కడ కూర్చుంటే ఏముందన్నారు. మరలా ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

## ఒక విద్యార్థి ఒక దేశం నినాదంతో యుడిఐఎస్ఇలో వివరాలు పెట్టండి

బాపట్ల, మేజర్‌న్యూస్: యు డి ఐ ఎస్ ఇ లో ప్రతి విద్యార్థి పేరు, వివరాలను నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. విద్యార్థుల సర్వే, అపార్ ఐడి నమోదు ప్రక్రియపై అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒక విద్యార్థి-ఒక దేశం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యు డి ఐ ఎస్ ఇ విధానంలోకి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ తేతెలిపారు. విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలన్నారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్త ఒదన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థుల విద్యార్హత, విద్యపై సమగ్ర వివరాలను సేకరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన వెబ్సైట్లోనే వివరాలు నిక్షిప్తం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 77,934 మంది ప్రైమరీ విద్యార్థులు ఉండగా 65,811 మంది వివరాలను నిక్షిప్తం చేయగా అపార్ ఐడి వచ్చిందన్నారు. అప్పర్ ప్రైమరీ లో 56,834 మంది ఉండగా 43,753 మందికి అపార్ ఐడి లు వచ్చాయన్నారు. సెకండరీ లో 35,001 మందికి గాను 19,918 మందికి ఐడి లు వచ్చాయని, హయ్యర్ సెకండరీ (ఇంటర్మీడియట్)లోని 19,354 మంది విద్యార్థులు ఉండగా, 3,854 మంది విద్యార్థులకు అపార్ (ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీలు వచ్చాయని వివరించారు. ప్రస్తుత ఆన్ లైన్ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆధార్ కార్డులు, స్టడీ సర్టిఫికెట్లలో విద్యార్థుల పేర్లు, వారి ఇంటి పేర్లు, పుట్టినరోజు తేదీలు తప్పులుగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో వైద్యశాలల్లోని జనన ధ్రువీకరణ పత్రాల దస్త్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. వాటిని సవరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఇందుకోసం ఆధార్ కేంద్రాలను ఆయా ప్రాంతాలలో తాత్కాలికంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం చీరాల, బాపట్ల, కర్లపాలెం మండలాలలో నమోదు ప్రక్రియ జాప్యంపై ఆరా తీశారు. విద్యార్థుల సమగ్ర వివరాల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఈవో ఎస్.పురుషోత్తం, ఆర్ ఐ ఓ ఎర్రయ్య, ఆర్డీవోలు, డి ఎల్ డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు అనుమతులు లేకుండా సమావేశాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో పలు గ్రామాల్లో పనులు నిర్వహణ, ఆమోదంపై ఆయా సర్పంచులు అనుమతి లేకుండా పంచాయతీ కార్యదర్శులు సమావేశాలను పెట్టినట్టుగా తీర్మానాలు చేయడంపై పలువురు సర్పంచులు ధ్వజమెత్తారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఎం.రామానా యుడు, షేక్ పాత్యసాహెబ్, ఈ.విజయలక్ష్మి, టి.వెంకట్ రెడ్డి ఎస్.పుల్లయ్య, ఓ.బలరామిరెడ్డి, మద్దులూరు ఎంపీటీసీ కే.సుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే రంతుల్లా, వైస్ ఎంపీపీ మండవ సులోచన, టి.రాగమ్మ, తదితరులు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా తీర్మానాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో చేసే ప్రతి పనికి సర్పంచ్‌లు ఆమోదం లేకుండా పనులు ఎలా చేపడుతారని ఆయా సర్పంచులు ధ్వజమెత్తారు. ఈ సమావేశానికి ఎంపీపీ బుడంగుంట విజయ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో డి. సురేష్ బాబు పర్యవేక్షించారు. సంతనూతలపాడు తదితర గ్రామాల్లో తాగునీరు మురికి కోపంగా మారాయని దీనిపై అధికారులు చర్యలు చేపట్టి గ్రామస్తులను వ్యాధిగ్రస్తుల నుంచి విముక్తి చేయాలని సమావేశంలో పలువులు ధ్వజమెత్తారు. సమావేశంలో పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, తదితర రంగాలపై సమావేశంలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 9, 10 తేదీల్లో ఓటర్ల ప్రక్రియకు సంబంధించి ప్రత్యేక బిఎల్ఓ క్యాంపులు కలవని దీనిని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఎంపీడీవో డి.సురేష్ బాబు కోరారు. సంతనూతలపాడు మండలంలో ఎన్టీఆర్ భరోసా కింద 68 21 మంది లబ్ధిదారులకు నెలకు



రెండు కోట్ల 87 లక్షల 13వేల రూపాయలను పెన్షన్ పంపిణీ చేస్తున్నట్టు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. సంక్షేమ పథకాలు పొందేవారు ఎన్‌పిసిఐ కింద పోస్ట్ ఆఫీస్‌లో రెండు వందల రూపాయలతో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని ఎంపీడీవో సురేష్ బాబు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు మండల అభివృద్ధికి నడుం బిగించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీలు తన్నీరు రాగమ్మ, మండవ సులోచన, ఏఈలు వీరాంజనేయులు, శాంతి ప్రియ, వెంకట్ స్వామి, కృష్ణ, వైద్యులు నాగరాజు, శ్రావ్య, వెటర్నరీ డాక్టర్ ప్రతాపరెడ్డి, వెలుగు ఏపిఎం బాబురావు, మండల వ్యవసాయ అధికారిని పి పావని, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఎంపీటీసీలు సుబ్బారావు, రంతుల్లా, వెంకట కృష్ణారెడ్డి, సుజాత, వెంకటేశ్వర్లు నాగరాజుకుమారి, సర్పంచులు దర్శి నాగమణి, ఎం.రామానాయుడు, టి.వెంకటరెడ్డి, షేక్ పాత్య సాహెబ్, బొడ్డు రామారావు, ఎస్.పుల్లయ్య, ఈ.విజయలక్ష్మి, బొలినేని కోమలి, ఎం.శైలజ గౌతమి, తలారి వెంకట్రావు, తదితరులు, పలు రంగాల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండల పరిధిలోని 33/11కేవీ సబ్ స్టేషన్ చీమకుర్తి, పల్లామల్లి, చీమకుర్తి నార్త్ మరమత్తులు దృష్ట్యా 9వ తేదీ ఉదయం 8గం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపేవేయుచున్నట్లు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలెనని విద్యుత్ శాఖ డి.ఈ.ఈ విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం బైపాస్ రోడ్‌లో పందెళ్లపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ముందుగా వెళుతున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన ద్విచక్ర వాహనదా రుడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. వివరాలు తెలియాల్సిన ఉంది.

## పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు సాగుపై అవగాహన



మద్దిపాడు, మేజర్‌న్యూస్: పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయవలెనని మండల వ్యవసాయ అధికారి కె. రమేష్ బాబు సూచిం చారు. శుక్రవారం మండలంలోని నాగన్నపాలెం, లింగంగుంట గ్రామాల్లో అవ గాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన శనగ మరియు మినుము, కంది పంటలను సాగు చేసుకోవాలని వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభము పొందవచ్చునని రైతులకు తెలిపారు. మండలంలో పొగాకు విస్తీర్ణం పెరుగుదల వలన మార్కెట్ ధరలు స్థిరముగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, పొలం కౌలు ధరలు విపరీతముగా పెరుగుట వలన రైతులు నష్టపోయే ప్రమాదము ఉందని తెలియ చేసినారు, పొగాకు విస్తీర్ణం తగ్గించాలని రైతులకు తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ బాబు, రైతు సేవా కేంద్రం సిబ్బంది చాందిని, పొగాకు సాగు చేయు రైతులు హాజరైయ్యారు.

## డిఆర్ఓ గంగాధర్‌ను కలిసిన తిరువీధుల



బాపట్ల,. మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా రెవెన్యూ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన డి. గంగాధర్ గౌడు ను మర్యాద పూర్వకంగా కలసిన యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్. ఆయనతోపాటు రేగుల గడ్డ సుబ్రహ్మణ్యం, పులిపాటి రమేష్ శాలువా, పుష్ప గుచ్ఛాంతో సన్మానించడం జరిగింది.